RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 11 సంచిక : 72 ఆదివారం 26 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## తెలంగాణలో ఫిబ్రవరి 25 నుంచే ఇంటర్ పరీక్షలు




**గతేడాది కన్నా పది రోజుల ముందే ప్రారంభం**

**ఈ ఏడాది పరీక్ష రాయనున్న 9.5 లక్షల మంది విద్యార్థులు**

**ప్రాక్టికల్ పరీక్షలకు 4.2 లక్షల మంది**

తెలంగాణలో ఈసారి ఇంటర్ పరీక్షలు ముందే జరగనున్నాయి. గతేడాది కన్నా పది రోజుల ముందే పరీక్షలు ప్రారంభించాలని ఇంటర్ బోర్డు ప్రతిపాదించగా.. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తాజా వివరాల ప్రకారం.. వచ్చే ఏడాది ఫిబ్రవరి 25 నుంచి - మిగతా 2 లో

## మునిసిపాలిటీలకు భారీగా నిధుల విడుదల

- తక్షణమే పనులు ప్రారంభించాలని రేవంత్ ఆదేశం
- రూ. 2,780 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- రాష్ట్రవ్యాప్తంగా 138 పురపాలక సంఘాల్లో 2,432 పనులకు ఆమోదం
- వెంటనే టెండర్లు పిలవాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం



తెలంగాణలోని పురపాలక సంఘాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 138 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో అభివృద్ధి పనుల కోసం రూ. 2,780 కోట్లను విడుదల చేస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో మొత్తం 2,432 పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.గ్రేటర్ హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో, మంజూరైన పనులకు సంబంధించి తక్షణమే టెండర్ల ప్రక్రియను ప్రారంభించి పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ - మిగతా 2 లో

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

**సెల్ ఫోన్ దొంగలపై కాల్పులు జరిపిన డీసీపీ చైతన్య**

**హైదరాబాద్ చాదర్‌ఘాట్‌లో కాల్పుల కలకలం**

**డీసీపీపై కత్తితో దాడికి యత్నించిన సెల్ ఫోన్ దొంగ**

**ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపిన డీసీపీ**

**దొంగకు గాయాలు...**

**ఆసుపత్రికి తరలింపు**



హైదరాబాద్ నగరంలో కాల్పుల కలకలం రేగింది. శనివారం సాయంత్రం చాదర్‌ఘాట్ ప్రాంతంలో ఇద్దరు సెల్ ఫోన్ దొంగలపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ సాయి చైతన్య స్వయంగా కాల్పులు జరిపారు. తనపై కత్తితో దాడికి యత్నించడంతో ఆయన ఆత్మరక్షణ కోసం కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ ఘటనలో ఓ దొంగ గాయపడగా, మరొకరు పరారయ్యారు.వివరాల్లోకి వెళితే, డీసీపీ సాయి చైతన్య శనివారం సాయంత్రం నగర పోలీస్ - మిగతా 2 లో

## సరిహద్దుల్లో భారత ఆర్మీ యుద్ధ విన్యాసాలు

- నోటమ్ జారీ చేసిన పాకిస్థాన్
- త్రిశూల్ పేరిట ఈ విన్యాసాలు నిర్వహించనున్నారు
- సర్‌క్రీక్ ప్రాంతంలో విన్యాసాలు చేయనున్న త్రివిధ దళాలు
- అత్యాధునిక ఆయుధాలతో ఎడారిలో డ్రిల్
- ఆపరేషన్ సిందూర్ తర్వాత త్రివిధ దళాలు కలిసి ఉమ్మడిగా ఇంత పెద్ద కసరత్తు నిర్వహించడం గమనార్హం
- భవిష్యత్తు యుద్ధాల్లో ఆధునిక టెక్నాలజీకి భారత సైన్యం పెద్దపీట వేస్తోంది
- అంతకుముందు విద్యుత్ విధ్వంస్ పేరుతో భారత సైన్యం యుద్ధ విన్యాసాలు చేపట్టింది



సరిహద్దుల్లో భారత సైనిక విన్యాసాలకు పాకిస్థాన్ వణుకుతోంది. రాజస్థాన్‌లోని జైసల్మేర్ జిల్లాలో థార్ శక్తి పేరిట భారత ఆర్మీ ముమ్మరంగా యుద్ధ విన్యాసాలు చేపట్టింది. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. థార్ ఎడారిలో యుద్ధ సన్నద్ధతను భారత సైన్యం ప్రదర్శించింది. ఎడారి భూభాగంలో అధునాతన పోరాట నైపుణ్యాలను, సమగ్ర యుద్ధ సామర్థ్యాలను వందలాది భారత సైనికులు ప్రదర్శించారు. ఈ డ్రిల్‌లో రోబోటిక్ మ్యూల్స్, డ్రోన్‌లు, రోబోట్ డాగ్‌లు, అటోర్ N1200 వాహనాలు, ట్యాంకులు, హెలికాప్టర్‌లు వంటి ఆధునిక యుద్ధ పరికరాలు పాల్గొన్నాయి. భవిష్యత్తు యుద్ధాల్లో సాంకేతికతదే పెద్దపీట కావడంతో అధునిక టెక్నాలజీకి భారత సైన్యం పెద్దపీట వేస్తోంది.మరోవైపు అక్టోబరు 30 నుంచి నవంబరు 10 వరకు పాక్ సరిహద్దులోని - మిగతా 2 లో

## ఆ స్మగ్లర్లను చంపేస్తాం - డొనాల్డ్ ట్రంప్




**అమెరికా తమపై యుద్ధాన్ని సృష్టిస్తోందన్న వెనిజులా అధ్యక్షుడు మదురో**

**కరేబియన్ సముద్రంలోకి విమాన వాహక నౌకను పంపిన అమెరికా**

**స్మగ్లర్లను నేరుగా చంపేస్తామంటూ డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు**

**యుద్ధ ప్రకటనకు కాంగ్రెస్ అనుమతి అవసరం లేదని స్పష్టం చేసిన ట్రంప్**

**అమెరికా దాడుల్లో 40 మందికి పైగా మృతి, మత్స్యకారులే అంటున్న స్థానికులు**

## ఒక్క జిల్లాలోనే 222 టన్నుల బంగారం

**రాజస్థాన్‌లో బయటపడ్డ కొత్త గనులు!**

**రాజస్థాన్‌లో వెలుగుచూసిన భారీ బంగారు నిల్వలు**

**బన్స్‌వారా జిల్లాలో మూడో బంగారు గని గుర్తింపు**

**సుమారు 222 టన్నుల స్వచ్ఛమైన బంగారం లభించే అవకాశం**

**దేశ డిమాండ్‌లో 25 శాతం తీర్చగలదని అంచనా**

**బంగారంతో పాటు ఇతర ఖనిజాలు కూడా లభించే ఛాన్స్**




## కర్నూలు బస్సు ప్రమాదంలో వీడిన మిస్టరీ




**బైక్ వెనుక కూర్చున్న ఎర్రిస్వామి అనే యువకుడ్ని ప్రశ్నించిన పోలీసులు**

**బైక్‌ను బస్సు ఢీకొట్టలేదని తేలిన వైనం**

**ముందుగా బైక్ స్కిడ్ అయి డివైడర్‌ను ఢీకొట్టిందని నిర్ధారణ**

**కిందపడిన బైక్‌ను బస్సు ఈడ్చుకెళ్లడంతో మంటలు చెలరేగాయి**

**ప్రమాదంలో 19 మంది మృతి చెందినట్లు హోంమంత్రి ప్రకటన**

## 'మొంథా' తుఫాను వస్తోంది

# అప్రమత్తంగా ఉండండి

- మొంథా' తుఫాను ముప్పుతో ఏపీకి రెడ్ అలెర్ట్ జారీ
- ఈ నెల 28న కాకినాడ వద్ద తీరం దాటనున్న తుఫాను
- గంటకు 110 కి.మీ వేగంతో పెనుగాలులు వీచే అవకాశం
- తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన
- వాతావరణశాఖ రెడ్ అలెర్ట్‌తో అత్యవసర టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం చంద్రబాబు
- ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశం
- ముందు జాగ్రత్త చర్యలతో తక్షణం సన్నద్ధం కావాలన్న ఆదేశం




రాష్ట్రానికి 'మొంథా' తుపాను పొంచివున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'మొంథా' తుపాను రాష్ట్రంపై ఈనెల 26, 27, 28, 29 తేదీల్లో తీవ్ర ప్రభావం చూపించనుందని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేయడంతో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. ప్రధానంగా ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో 'మొంథా' తీవ్ర తుపానుగా మారి తీరం దాటుతుందని, - మిగతా 2 లో

## మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి అక్కడ మేం విమానాశ్రయం నిర్మిస్తాం

- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు
- ఢిల్లీలో ఆధునికీకరించిన టెర్మినల్ 2ను ప్రారంభించిన మంత్రి రామ్మోహన్ నాయుడు
- 2047 నాటికి దేశంలో 350 విమానాశ్రయాలే లక్ష్యమని వెల్లడి
- AI-171 విమాన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని స్పష్టీకరణ
- దేశంలోనే తొలిసారిగా విమానం బ్లాక్ బాక్స్‌ను డీకోడ్ చేశామని ప్రకటన




"గత పదేళ్లలో దేశంలో ఎన్నో విమానాశ్రయాలను నిర్మించాం. ఈ విషయంలో మేం నిపుణులమయ్యాం. మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి, మేం అక్కడ అత్యాధునిక విమానాశ్రయాన్ని నిర్మిస్తాం" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. శనివారం నాడు ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆధునికీకరించిన టెర్మినల్ 2ను ఆయన ప్రారంభించారు.కాగా, విస్తరణ పనుల కోసం ఏప్రిల్ 2025 నుంచి మూసివేసిన ఈ టెర్మినల్, ఆదివారం తిరిగి కార్యకలాపాలు ప్రారంభించనుంది.ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, భారత విమానయాన రంగంలో - మిగతా 2 లో

# సంపాదకీయం

## ఆదివాసీ విప్లవ పోరాట జ్వాల



అడవితల్లి ముద్దుబిడ్డలైన ఆదివాసీలు బుక్కెడు బువ్వ కోసం, భూమి కోసం ఆరాటపడుతుంటే చలించిపోయి... వారి హక్కుల కోసం, జల్ జమీన్ కోసం తెల్లదొరలపైనా, నల్లదొరలపైనా, నైజాం సర్కార్‌పైనా సమరశంఖం పూరించిన గోండ్ పోరాట యోధుడు కొమరం భీమ్. గిరిజనేతర అస్తిత్వం దోపిడీపైనా, గిరిజనేతర సామ్రాజ్యవాదంపైనా పోరాడి బూటకపు ఎన్‌కౌంటర్‌లో అమరజీవి అయ్యారు.దేశంలో, రాష్ట్రంలో చరిత్ర పరిణామ క్రమంలో ఆధిపత్యం అణచివేతకూ వ్యతిరేకంగా సంప్రదాయకమైన ఆయుధాలు చేపట్టి... సాయుధ పోరాటాల ద్వారానే స్వయంపాలన వస్తుందని దృఢంగా నమ్మి, నాటి నుంచి నేటి వరకు ఆదివాసీలు చేస్తున్న పోరాటాల చరిత్ర ఘనమైనది. 1240%-%1749 మధ్య కాలంలో స్వేచ్ఛగా విలసిల్లిన గోండ్వానా రాజ్యాలు ఆంగ్లేయుల రాకతో విచ్ఛిన్నమయ్యాయి. ఆదివాసీల జీవన విధానం, అస్తిత్వం దెబ్బతిన్నది. 1836 నుంచి 1860 వరకు రాంజీ గోండ్ నాయకత్వంలో ఆదివాసీలు వీరోచితంగా పోరాడారు. ఆ పోరాట వారసత్వంగా ఆదిలాబాద్ అడవితల్లి ఒడి నుంచి ఆవిర్భవించిన ఆణిముత్యం, ఆదివాసీ విప్లవ పోరాట జ్వాల కొమరం భీమ్. 1900, అక్టోబరు 22న ఆదిలాబాద్ జిల్లాలో జన్మించారాయన. ఆంగ్లేయులు, నైజాం నవాబులు కొనసాగిస్తున్న దోపిడి, దుర్మార్గాలు, అరాచకాలు, అణచివేతకు వ్యతిరేకంగా ఆసిఫాబాద్ పరిసర 50 ఆదివాసీ గ్రామాలలో యువకులను కూడగట్టి గెరిల్లాసైన్యం ఏర్పాటు చేశారు. జోడేఘాట్ కేంద్రంగా నిజాం సైన్యంపై గెరిల్లా యుద్ధం చేశారు. 1940 సెప్టెంబర్ ఒకటిన రాత్రివేళ కొండలలో నిజాం సైన్యంతో వీరోచితంగా పోరాడారు. ఆ పోరాటంలో వెన్నుపోటు రాజకీయాల ద్వారా దొంగదెబ్బ తీసి బూటకపు ఎన్‌కౌంటర్‌లో కొమరం భీమ్‌ను నిజాం సైనికులు కాల్చి చంపారు. ఆయన వీరమరణం పొంది, నేడు ఆదివాసీ అస్తిత్వ ఆత్మగౌరవ ఉద్యమాలకు ఊపిరిగా నిలుస్తున్నారు. ఆయన వర్ధంతిని ఆదిలాబాదు నుంచి శ్రీకాకుళం వరకు ఉన్న ఆదివాసీలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తారు. స్వయంపాలన ఉద్యమాల కోసం ఆదివాసీలను మేల్కొలిపి, సామాజిక న్యాయం కోసం సమరశంఖం పూరించి, ఆదివాసీ అస్తిత్వ ఉద్యమాలకు ప్రాణం పోసిన వ్యక్తి కొమరం భీమ్.నీళ్లు, నియామకాలు, నిధులు, స్వయంపాలన, ఆత్మగౌరవంతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆదివాసీలకు స్వయంపాలన కల్పించాలనే కొమరం భీమ్ ఆశయాన్ని నేటి పాలకులు పట్టించుకోవడం లేదు. 5వ షెడ్యూల్ ద్వారా రాజ్యాంగ విరుద్ధంగా ఆదివాసీ భూభాగాన్ని ఆంధ్ర, తెలంగాణగా విభజించటమే కాకబీ జిల్లాల పునర్విభజన పేరుతో ఆదివాసీ ప్రాంతాలనూ మైదాన ప్రాంతాలలో కలిపి ఆదివాసీల అస్తిత్వాన్ని పాలకులు దెబ్బతీసారు. హరితహారం పేరుతో ఆదివాసీల భూములను బలవంతంగా లాక్కొని, వాటిలో మొక్కలు నాటి, ఆదివాసులకు అన్యాయం చేస్తున్నారు. తెలంగాణలో సాదాబైనామా కోసం జీవో 53 తీసుకువచ్చి, ఏజెన్సీలో 1/70 చట్టాన్ని నిర్వీర్యం చేసి, ఆదివాసుల భూములను గిరిజనేతరులకు దోచిపెట్టడానికి కుట్రలు పన్నుతున్నారు.గిరిజనేతర సామ్రాజ్యవాదం నేడు దేశంలో, దండకారణ్యంలో, రాష్ట్రంలో, జిల్లాల్లో అడుగుబెట్టి ఆదివాసీ ప్రాంతాలలో ఉన్న సహజవనరులు, ఖనిజ సంపదనూ దొడ్డిదారిలో దోచుకుంటున్నారు. దండకారణ్యంలో ఆదివాసీలపై నరమేధం కొనసాగుతోంది. ఆదివాసీ మహిళలపై అంతులేని అత్యాచారాలు కొనసాగుతున్నాయి. ఆదివాసీ ప్రజాప్రతినిధులు గిరిజనేతర రాజకీయ పార్టీలలో కీలు బొమ్మలుగా మారారు. ఏజెన్సీలో ఆదివాసీలను దోపిడీ చేస్తూ వారిపై పెత్తనం చెలాయిస్తున్న గిరిజనేతరులు... నేడు ఆదివాసీల రిజర్వేషన్స్ కబ్జా చేయాలని కుట్రలు పన్నుతున్నారు. మరోవైపు చెల్లప్ప కమిషన్ ద్వారా మరో మూడు కులాలను ఎస్టీ జాబితాలో కలిపి, ఆదివాసులను నిర్వీర్యం చేస్తున్నారు. దేశంలో ఏజెన్సీ ఏరియాలో ఉన్న గిరిజనేతరులు ఆదివాసీల రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తూ వారిపై ఆధిపత్యం చెలాయిస్తున్నారు. దీనికి రాజకీయ పార్టీలు కూడా మద్దతు తెలుపుతున్నాయి. ఆదివాసీల జీవన విధానం విధ్వంసమవుతున్నా ప్రజాస్వామికవాదులు, ప్రజా సంఘాలు, మేధావులు నోరు మెదపటం లేదు.ఏజెన్సీలో గిరిజనేతరుల ఓటు హక్కు రద్దు చేయాలి, వారి వలసలు అరికట్టాలి. ఎస్టీ జాబితా నుంచి లంబాడీలనూ తొలగించాలి. ఐటీడీఏలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలి. ఇందులో అటెండరు నుంచి ఐఏఎస్ వరకు ఆదివాసీలనే నియమించాలి. ఏజెన్సీలో 1/70 చట్టాన్ని పీసా చట్టాన్ని, జీవో నెం.3ని పకడ్బందీగా అమలు చేయాలి. ఏజెన్సీలో పోలీస్ శాఖనూ ఐటీడీఏ నియంత్రణలోకి తీసుకురావాలి. ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు కాపాడాలి. ఏజెన్సీలో ఆదివాసీలు సాగుచేస్తున్న పోడుభూములకు పట్టాలు ఇవ్వాలి. అలాగే గిరిజనేతరుల పట్టాలు రద్దు చేయాలని ఆదివాసీలు కోరుతున్నారు. పై డిమాండ్స్ సాధన కోసం కొమరం భీమ్ స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉంది. అప్పుడే ఆయన కలలు కన్న ఆదివాసీల స్వయంపాలన సాధ్యమవుతుంది.

## ఆ స్మగ్లర్లను చంపేస్తాం - డొనాల్డ్ ట్రంప్

అమెరికా తమపై ఒక కొత్త యుద్ధాన్ని సృష్టిస్తోందని వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో తీవ్ర ఆరోపణలు చేశారు. కరేబియన్ సముద్రంలోకి అమెరికా తన విమాన వాహక నౌకను పంపడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరాయి. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకే ఈ చర్య అని పెంటగాన్ చెబుతున్నప్పటికీ, ఇది తమను లక్ష్యంగా చేసుకున్న బలప్రదర్శనే అని వెనిజులా భావిస్తోంది.శుక్రవారం టెలివిజన్‌లో ప్రసంగించిన మదురో "వారు మరో అంతులేని యుద్ధాన్ని సృష్టిస్తున్నారు. మేం దానిని నివారిస్తాం" అని అన్నారు. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఈ ఉద్రిక్తతలను మరింత పెంచాయి. వెనిజులాలో మాదకద్రవ్యాల స్మగ్లర్లపై దాడులు చేయడానికి కాంగ్రెస్ నుంచి యుద్ధ ప్రకటన అవసరం లేదని చెబుతూ, "వారిని మేం చంపేస్తాం. వాళ్లు చచ్చిపోతారు" అని ట్రంప్ గురువారం విలేకరులతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.లాటిన్ అమెరికాలో 'నార్కో-టెర్రరిస్టుల'పై పోరు పేరుతో ఈ ఏడాది ఆరంభంలో ట్రంప్ ఈ సైనిక ఆపరేషన్‌ను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఒక విమాన వాహక నౌక, ఎనిమిది యుద్ధ నౌకలు, పలు %ఖీ%-35 స్టెల్త్ ఫైటర్ జెట్‌లను కరేబియన్ ప్రాంతంలో మోహరించారు. మాదకద్రవ్యాల రవాణా మార్గాలను దెబ్బతీయడమే లక్ష్యమని అమెరికా అధికారులు చెబుతున్నారు. అయితే, ఇప్పటివరకు అమెరికా జరిపిన దాడుల్లో పది పడవలు ధ్వంసం కాగా, 40 మందికి పైగా మరణించారు. వీరిలో చాలామంది సాధారణ మత్స్యకారులేనని స్థానిక ప్రభుత్వాలు, మృతుల కుటుంబాలు ఆరోపిస్తున్నాయి.ఈ సైనిక మోహరింపును అమెరికా మరింత విస్తరిస్తోంది. వెనిజులా తీరానికి సమీపంలో ఉన్న ట్రినిడాడ్ అండ్ టొబాగోతో కలిసి సంయుక్త నౌకాదళ విన్యాసాలు నిర్వహించనున్నట్లు గురువారం ప్రకటించింది. అక్టోబర్ 26 నుంచి 30 వరకు యూఎస్ఎస్ గ్రేవ్లీ అనే గైడెడ్-మిస్సైల్ డిస్ట్రాయర్ పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో నిలపనుండగా, అమెరికా మెరైన్లు స్థానిక దళాలకు శిక్షణ ఇవ్వనున్నారు.

## ఒక్క జిల్లాలోనే 222 టన్నుల బంగారం

దేశంలో అత్యధిక ఖనిజ సంపద కలిగిన రాష్ట్రాల్లో ఒకటైన రాజస్థాన్, ఇప్పుడు బంగారు నిల్వల విషయంలో మరోసారి వార్తల్లో నిలిచింది. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతమైన బన్స్‌వారా జిల్లాలో భారీగా బంగారు నిక్షేపాలు ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు. ఈ ఆవిష్కరణతో బన్స్‌వారా.. దేశానికి కొత్త స్వర్ణ రాజధానిగా మారే అవకాశం ఉంది. జిల్లాలోని ఘటోల్ తెహసీల్ పరిధిలోని కంకారియా గ్రామంలో ఈ నిల్వలను గుర్తించారు. ఇప్పటికే ఇక్కడ ఉన్న భుకియా, జగ్‌పురా గనుల తర్వాత ఇది మూడో అతిపెద్ద బంగారు గనిగా నిలవనుంది.భూగర్భ శాస్త్రవేత్తలు జరిపిన సర్వేల ప్రకారం, కంకారియా ప్రాంతంలో దాదాపు 3 కిలోమీటర్ల మేర బంగారు ఖనిజం విస్తరించి ఉన్నట్లు బలమైన ఆధారాలు లభించాయి. ఈ ప్రాంతంలో మొత్తం 940.26 హెక్టార్ల విస్తీర్ణంలో 113.52 మిలియన్ టన్నుల బంగారు ఖనిజం ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ఖనిజాన్ని శుద్ధి చేసిన తర్వాత సుమారు 222.39 టన్నుల స్వచ్ఛమైన బంగారం లభించవచ్చని నిపుణులు చెబుతున్నారు. రాజస్థాన్‌లో ఇప్పటివరకు వెలుగుచూసిన అతిపెద్ద బంగారు నిల్వల్లో ఇది కూడా ఒకటి కావడం గమనార్హం.కంకారియా-గారా ప్రాంతంలో బంగారంతో పాటు రాగి, నికెల్, కోబాల్ట్ వంటి ఇతర విలువైన ఖనిజాలు కూడా లభించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అన్ని అనుమతులు లభించి, మైనింగ్ కార్యకలాపాలు ప్రారంభమైతే, భారతదేశంలో బంగారం తవ్వకాలు జరిపే అతికొద్ది రాష్ట్రాల జాబితాలో రాజస్థాన్ కూడా చేరుతుంది. అంతేకాకుండా, భవిష్యత్తులో దేశం మొత్తం బంగారం డిమాండ్‌లో 25 శాతం వరకు ఒక్క బన్స్‌వారా జిల్లా నుంచే సరఫరా చేసే సామర్థ్యం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.ఇదిలా ఉండగా, గతంలో భుకియా-జగ్‌పురా మైనింగ్ బ్లాక్‌ల కోసం ప్రభుత్వం నిర్వహించిన వేలంలో గెలిచిన సంస్థ.. అవసరమైన హామీ మొత్తాన్ని జమ చేయడంలో విఫలమైంది. దీంతో ప్రభుత్వం ఆ లైసెన్స్‌ను రద్దు చేసింది. ప్రస్తుతం ఈ బ్లాక్‌ల కోసం మళ్లీ టెండర్ల ప్రక్రియ పూర్తి కాగా, నవంబర్ 3న బిడ్లను తెరవనున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధిక రెవెన్యూ వాటాను చెల్లించే సంస్థకు మైనింగ్ లైసెన్సును కేటాయించనున్నారు.

# 'మొంథా' తుఫాను వస్తోంది అప్రమత్తంగా ఉండండి

ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**80 నుంచి 100 మి.మీ. మేర భారీ వర్షాలు :**

శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి వరకూ దీని ప్రభావం ఉంటుందని 80 నుంచి 100 మి.మీ. మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వరదల నుంచి ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ఇప్పటి నుంచే సన్నాహక చర్యలు సమగ్రంగా చేపట్టాలని సీఎం ఆదేశించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ తుపాను రక్షణ చర్యలకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని తగిన వనరులతో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. తీరప్రాంత ప్రజలకు తుఫానుపై అవగాహన కల్పించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అవసరమైతే విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని చెప్పారు.

**నిరంతరంగా అత్యవసర సేవలు :** అలాగే అన్ని ప్రధాన, మధ్య తరహా రిజర్వాయర్లలో నీటిమట్టాలను పర్యవేక్షించి నీటి విడుదల శాస్త్రీయంగా జరపాలని చంద్రబాబు ఆదేశించారు. రియల్ టైమ్‌లో వచ్చే సమాచారాన్ని తక్షణం ప్రభుత్వ యంత్రాంగంలోని కింది స్థాయి వరకు తీసుకువెళ్లాలని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే సిద్ధం చేయాలన్నారు. అలాగే కాకినాడలో హాస్పిటల్ ఆన్ వీల్స్ సేవలను ప్రారంభించాలని సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు అన్నీ అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, సివిల్ సప్లైస్ వంటి అత్యవసర సేవలు నిరంతరం కొనసాగేలా చూడాలని నిర్దేశించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ఇన్‌ఛార్జి అధికారులను నియమించి, తుపాను నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**తీర ప్రాంత విద్యా సంస్థలకు సెలవులు :**

'మొంథా' తుపాను ముప్పుతో ఏపీలోని తీర ప్రాంత జిల్లాల్లో ఉన్న విద్యా సంస్థలకు 28, 29 తేదీల్లో సెలవు ప్రకటించాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు ప్రయాణాలు మానుకోవాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురవనుండటంతో మచిలీపట్నం, దివిసీమ, విజయవాడ, గుంటూరు, ఏలూరు, గోదావరి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

**బంగాళాఖాతంలో వాయుగుండం :**

మరోవైపు ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోంది. ఇది పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ క్రమేపీ బలపడుతోంది. సోమవారం ఉదయానికి తుపానుగా మారే అవకాశాలు ఉన్నాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. తుపానుగా మారిన తర్వాత ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలపై ప్రభావం చూపిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. నైరుతి బంగాళాఖాతం- పశ్చిమ మధ్య బంగాళాఖాతం నడుమ తుపానుగా ఏర్పడుతుందని, విశాఖ నుంచి నెల్లూరు వరకూ తీరం వెంట కోస్తాంధ్రపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. తుపానుగా రూపాంతరం చెందాక, నెల్లూరు నుంచి కళింగపట్నం వరకూ తీర ప్రాంతంలో 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించారు.

**26న సాయంత్రంలోగా ఇళ్లకు వెళ్లాలి:**

తుపాను కారణంగా ఈ నెల 27, 28, 29, తేదీలలో జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటిస్తున్నట్లు కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి 3 రోజుల పాటు సెలవు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులందరూ ఈనెల 26వ తేదీ సాయంత్రంలోగా ఇళ్లకు వెళ్లే విధంగా అధికారులు బాధ్యత తీసుకోవాలని సూచించారు.

## మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి , అక్కడ మేం అత్యాధునిక విమానాశ్రయం నిర్మిస్తాం




రాబోయే రోజుల్లో భారీ విస్తరణ చేపట్టనున్నట్లు తెలిపారు. 2047 నాటికి దేశంలో విమానాశ్రయాల సంఖ్యను 350కి పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 164 విమానాశ్రయాలు పనిచేస్తున్నాయని, రానున్న రెండు దశాబ్దాల్లో మరో 200 ఎయిర్‌పోర్ట్‌లను నిర్మించాలనే లక్ష్యంతో ఉన్నామని మంత్రి వివరించారు. "విమానాశ్రయాలను నిర్మించడం ఇప్పుడు పెద్ద సవాల్ కాదు, భారత్‌కు మరిన్ని విమానాలను తీసుకురావడం ఎలా అనేదే అసలైన సవాల్" అని ఆయన వ్యాఖ్యానించారు. ఢిల్లీ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ఏవియేషన్ హబ్‌గా మార్చే బృహత్తర ప్రణాళికలో టెర్మినల్ 2 ఆధునికీకరణ ఒక కీలకమైన ముందడుగు అని పేర్కొన్నారు.ఢిల్లీ విమానాశ్రయంపై ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగిన నేపథ్యంలో, దీని సామర్థ్యాన్ని 120 మిలియన్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. టెర్మినల్ 2 విస్తరణతో సుమారు 15 మిలియన్ల సీట్ల సామర్థ్యం పెరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ప్రపంచంలోని ప్రతిష్ఠాత్మక '100 మిలియన్ ప్లస్' క్లబ్‌లో చేరింది. ప్రపంచవ్యాప్తంగా కేవలం ఆరు విమానాశ్రయాలకు మాత్రమే ఈ ఘనత ఉంది. AI-171 విమాన ప్రమాదంపై అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, దీనిపై 'సమగ్ర దర్యాప్తు' జరుగుతోందని, దానికి కచ్చితమైన కాలపరిమితి చెప్పలేమని అన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ నిబంధనలకు అనుగుణంగా దర్యాప్తు చేస్తోందని వివరించారు. ఇదే సమయంలో, ప్రమాదానికి గురైన విమానం బ్లాక్ బాక్స్‌ను తొలిసారిగా భారత్‌లోనే డీకోడ్ చేశామని, ఇది దేశీయంగా సాధించిన ఒక పెద్ద సాంకేతిక విజయమని ఆయన వెల్లడించారు.

# కర్నూలు బస్సు ప్రమాదంలో వీడిన మిస్టరీ

కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం వెనక ఉన్న మిస్టరీ వీడింది. తొలుత ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, బైక్‌ను నేరుగా ఢీకొట్టడం వల్లే మంటలు చెలరేగాయని భావించగా, పోలీసుల దర్యాప్తులో అది తప్పని తేలింది. బైక్‌పై వెనుక కూర్చుని ప్రయాణిస్తూ స్వల్ప గాయాలతో బయటపడిన ఎర్రిస్వామిని పోలీసులు ప్రశ్నించడంతో అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. శివశంకర్, అతని స్నేహితుడు ఎర్రిస్వామి ఇద్దరూ బైక్‌పై లక్ష్మీపురం నుంచి రాత్రి 2 గంటలకు బయలుదేరారు. ఎర్రిస్వామిని ఇంటి వద్ద దించేందుకు శివశంకర్ తుగ్గలి బయల్దేరాడు. మార్గమధ్యంలో కియా షోరూం వద్ద ఓ పెట్రోల్ బంకులో ఇంధనం నింపుకున్నారు. రోడ్డుపైకి వచ్చిన కొద్దిసేపటికే వారి బైక్ అదుపుతప్పి స్కిడ్ అయింది. వేగంగా



కుడివైపున ఉన్న డివైడర్‌ను ఢీకొట్టడంతో ఇద్దరూ కిందపడిపోయారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్వల్ప గాయాలైన ఎర్రిస్వామి, రోడ్డుపై ఎగిరిపడిన తన స్నేహితుడిని, రోడ్డు మధ్యలో ఉన్న బైక్ ను పక్కకి తీయాలని అనుకున్నాడు.శివశంకర్‌ను రోడ్డు పక్కకు లాగేందుకు ఎర్రిస్వామి ప్రయత్నిస్తున్న సమయంలోనే, ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చింది. రోడ్డు మధ్యలో పడి ఉన్న వారి బైక్‌ను చాలాదూరం ఈడ్చుకెళ్లింది. దాంతో ఒక్కసారిగా నిప్పురవ్వలు చెలరేగి మంటలు వ్యాపించాయి. ఈ క్రమంలోనే బస్సు పూర్తిగా దగ్ధమైంది. బస్సు మంటల్లో చిక్కుకోవడం చూసిన ఎర్రిస్వామి భయపడి తన స్వగ్రామం తుగ్గలి వెళ్లిపోయాడు.కాగా, ఈ ఘోర దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు సజీవదహనమైనట్లు రాష్ట్ర హోంమంత్రి అనిత నిన్న ప్రకటించిన విషయం విదితమే. మొదట ఇది రోడ్డు ప్రమాదంగా భావించినా, ఎర్రిస్వామి వాంగ్మూలంతో ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై స్పష్టత వచ్చింది.

# సరిహద్దుల్లో భారత ఆర్మీ యుద్ధ విన్యాసాలు

సర్‌క్రీక్ ప్రాంతంలో భారత త్రివిధ దళాలు పెద్ద ఎత్తున విన్యాసాలు చేపట్టేందుకు సిద్ధమయ్యాయి. త్రిశూల్ పేరిట ఈ విన్యాసాలు నిర్వహించనున్నారు. ఈ క్రమంలో పాకిస్థాన్ అప్రమత్తమైంది. తమ గగనతలంలో ఆంక్షలు విధిస్తూ విమానయాన సంస్థలకు నోటమ్ జారీ చేసింది. 28వేల అడుగుల ఎత్తు వరకు భారత త్రివిధ దళాలు విన్యాసాలు చేసేందుకు గగనతలాన్ని రిజర్వ్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత త్రివిధ దళాలు కలిసి ఉమ్మడిగా ఇంత పెద్ద కసరత్తు నిర్వహించడం గమనార్హం. ఉమ్మడి కార్యాచరణ సామర్థ్యాలు, స్వావలంబనను ప్రదర్శించడమే లక్ష్యంగా దీన్ని ఏర్పాటు చేసినట్లు రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొంది.సర్‌క్రీక్ ప్రాంతంలో పాకిస్థాన్ వక్రబుద్ధి చూపిస్తే దాని ఫలితం తీవ్రంగా ఉంటుందని ఇటీవల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. సర్‌క్రీక్ అనేది గుజరాత్ తీరం వెంబడి ఉన్న సున్నితమైన వ్యూహాత్మక ప్రాంతం. ఇది రెండు దేశాల మధ్య వివాదాస్పదమైన ప్రాంతం కూడా. ఈ ప్రాంతంలో పాక్ తన సైనిక మౌలిక సదుపాయాలను ముమ్మరం చేసిందనే నిఘా నివేదికలు వెలువడిన తర్వాత రాజ్‌నాథ్ నుంచి హెచ్చరికలు వచ్చాయి. పాక్ సరిహద్దుకు దగ్గరగా ఉన్న ఈ ప్రాంతంలో భారత్ భారీ విన్యాసాలు చేయాలనుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.అంతకుముందు అక్టోబర్ 14న భారత సైన్యానికి చెందిన నార్తన్ కమాండ్ విభాగం విద్యుత్ విధ్వంస్ పేరుతో యుద్ధ విన్యాసాలు చేపట్టింది. ఇందులో భాగంగా భారత నెట్‌వర్క్ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని సాగిన యుద్ధ



విన్యాసాలను లెఫ్టినెంట్ జనరల్ ప్రతీక్ శర్మ పర్యవేక్షించారు. నెట్‌వర్క్-కేంద్రీకృత కార్యాచరణ సామర్థ్యాలను ప్రదర్శించే అత్యాధునిక సామర్థ్యాలను ఈ విన్యాసాలలో సైన్యం చేపట్టింది. భవిష్యత్తులో యుద్ధాల రూపురేఖలు పూర్తిగా మారిపో తాయని సైనిక అధికారులు తెలిపారు. కేవలం ఆయుధాలతో కాకుండా సైబర్ వార్, సాంకే తికత, మానవరహిత వైమానిక వాహనాలు, ఉపగ్రహ ఆధారిత నిఘా, ఆర్థికవ్యవస్థ, దౌత్యం వంటి పలు అంశాలను ఆయుధాలుగా ఉపయోగిస్తారని చెప్పారు. అందువల్లే భారత సైన్యం బహుళ-డొమైన్ కార్యకలాపాలపై దృష్టిసారించిందని, అంతరిక్షం, సైబర్ వంటి వాటిని ఆధారంగా చేసుకొని ఆధునిక యుద్ధాలను ఎదుర్కొనేందుకు మన సైన్యం సంసిద్ధమవుతోందని వివరించారు.

## తెలంగాణలో ఫిబ్రవరి 25 నుంచే ఇంటర్ పరీక్షలు

ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య ఈ రోజు మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. ఇంటర్ పరీక్షల తేదీలతో పాటు సిలబస్‌లోనూ మార్పులు చేసినట్లు తెలిపారు.ఫస్టియర్ లో ల్యాబ్స్, ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఉండనున్నాయి. ఇంటర్నల్ పరీక్షలకు 20, ఎక్స్‌టర్నల్ పరీక్షలకు 80 మార్కులు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. కాగా, ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తంగా 9.50 లక్షల మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు ప్రతిఏటా సుమారు 4.20 లక్షలకు పైగా విద్యార్థులు అటెండ్ అవుతుంటారు. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో హాజరయ్యే అవకాశం ఉంది. ఈసారి ప్రాక్టికల్ పరీక్షలను గవర్నమెంట్ కాలేజీలలోనే నిర్వహించేలా బోర్డు ఏర్పాట్లు చేస్తోంది. దీనికి అనుగుణంగా ఇంటర్ ప్రాక్టికల్స్ షెడ్యూల్ ను రెడీ చేసింది.

## మునిసిపాలిటీలకు భారీగా నిధుల విడుదల



రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా, కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీలు, సమీప గ్రామాలను విలీనం చేసుకున్న పురపాలక సంఘాల్లో అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన స్పష్టమైన సూచనలు చేశారు.'తెలంగాణ రైజింగ్ విజన్ 2027'లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర పట్టణాలను కూడా 'గ్రోత్ హబ్'లుగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ నిధుల కేటాయింపు జరిగిందని ఉన్నతాధికారులు తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులు మరింత ఊపందుకోనున్నాయి.

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం




కమిషనర్ కార్యాలయంలో సమావేశం ముగించుకుని తిరిగి తన కార్యాలయానికి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. చాదర్‌ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండ్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు ఒకరి నుంచి సెల్‌ఫోన్ లాక్కొని పారిపోవడాన్ని ఆయన గమనించారు. వెంటనే అప్రమత్తమైన డీసీపీ, తన గన్‌మెన్‌తో కలిసి వారిని పట్టుకునేందుకు వెంబడించారు. ఈ క్రమంలో దొంగల్లో ఒకరు డీసీపీపై కత్తితో దాడికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో ఒక దొంగతో తోపులాటలో డీసీపీ కిందపడిపోయారు. అనంతరం ఇద్దరు దొంగలు పారిపోయేందుకు ప్రయత్నించగా, డీసీపీ తన సర్వీస్ రివాల్వర్‌తో వారిపై మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. దాంతో ఒక దొంగకు ఛాతీ, వెన్ను భాగంలో గాయాలయ్యాయి. గాయపడిన ఒక దొంగ అప్పటికీ పారిపోయేందుకు ప్రయత్నించి విక్టోరియా భవనం పైనుంచి దూకాడు. దాంతో అతడికి తీవ్రగాయాలు కావడంతో కదల్లేని స్థితిలో పోలీసులకు పట్టుబడ్డాడు.పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని చికిత్స నిమిత్తం బంజారాహిల్స్ ఆసుపత్రికి తరలించారు. మరో దొంగ అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న సౌత్ ఈస్ట్ జోన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. స్వల్పంగా గాయపడిన డీసీపీ సాయి చైతన్యకు మలక్ పేట ఆసుపత్రిలో చికిత్స అందించారు.పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. పట్టుబడిన నిందితుడి నేర చరిత్రపై పోలీసులు ఆరా తీస్తున్నారు. విధి నిర్వహణలో డీసీపీ సాయి చైతన్య చూపిన చొరవ, ధైర్యాన్ని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఘనంగా పిఎల్ఎస్ బిర్యాని సెంటర్ అధినేత పందుల లింగస్వామి జన్మదిన వేడుకలు



**తెలంగాణసేన, నల్గొండ : నల్లగొండ జిల్లా,** మునుగోడులో మండల కేంద్రంలోని పి ఎల్ ఎస్ బిర్యాని సెంటర్ అధినేత పందుల లింగస్వామి జన్మదిన వేడుకలు మునుగోడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మ దిన కార్యక్రమానికి విచ్చేసిన డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు ఉడుత సైదులు, స్నేహితులు అందరూ కలిసి, కేకు కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుగోడు ఉప సర్పంచ్ పందుల పవిత్ర శ్రీను, కాంగ్రెస్ నాయకులు సంపత్ కుమార్, పందుల ధనేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు అనంత సాయికుమార్ గౌడ్, జాల శివ, పందుల సుఖేందర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు..

# ధాన్యం కొనుగోలు సెంటర్ ను ప్రారంభించిన ప్రణవ్..

- రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం.
- వర్షాకాలం సంబంధించి రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు ఉంటుందని అంచనా..
- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు..





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 25** బీవర్షాకాలం సీజన్ కు సంబంధించి రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరుగుతాయని ప్రభుత్వం అంచనా వేసిందని,దానికి తగ్గట్టుగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున కమలాపూర్ మండల పరిధిలోని ఉప్పల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉందని,దళారులను నమ్మి మోసపోవద్దని,వర్షాకాలం సంబంధించి టార్పాలిన్ కవర్లు,బార్దాన్ సంచలను సిద్ధం చేసుకోవాలని ఇప్పటికే అధికారులకు సూచనలు చేశామని తెలిపారు.సోమవారం నుండి పూర్తిస్థాయిలో కొనుగోళ్లు ప్రారంభం అవుతాయని,దానికి అనుకూలంగా మిల్లర్లతో కూడా మాట్లాడామని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం,రైతులు,హమాలీ సంఘం,ఉప్పల్ గ్రామ ప్రజలు,కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆకాశ దీపం వెలిగించిన ఆష్టా గ్రామస్తులు



**ముధోల్:అక్టోబర్ 25:తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్:కార్తీక మాసం పురస్కరించుకుని మండలంలోని ఆష్టా గ్రామంలో గల రామాలయంలో స్థానికులు శనివారం ఆకాశ దీపాన్ని వెలిగించారు.కార్తీక దీపోత్సవంలో భాగంగా రాయలయంలో గ్రామస్తులందరూ దీపాలు వెలిగించడం జరిగింది.దీపోత్సవం కార్యక్రమం గ్రామస్తులతో సంతోషంగా నిర్వహించడం జరిగిందని ఆష్టా గ్రామ యువ నాయకులు రావుల శ్రీనివాస్ తెలిపారు.అందరి జీవితాల్లో వెలుగు నిండి గ్రామస్తులందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు,మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ



**కోనరావుపేట, అక్టోబర్ 25 (తెలంగాణ సేన) :** కోనరావుపేట మండలం కనగర్తి గ్రామం వంగపల్లి దేవయ్య తల్లి వంగపల్లి లక్ష్మీనరసవ్వ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను, సుద్దల గ్రామానికి చెందిన దొబ్బల కాంతయ్య గారి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, అలాగే సుంకరి రమేష్ గారి తల్లి ఇటీవల మరణించగా, అంగన్వాడి ఆయమ్మ దొబ్బల మరియమ్మ ఇటీవల జరిగిన ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్ రావు,మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ భూమా రెడ్డి, సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, చంద్రయ్య గౌడ్, వంశీకృష్ణ, గోపు పర్శరాములు, గోపాల్ రెడ్డి, ప్యాక్స్ వైస్ చైర్మన్ మహేష్, మాసం సుమన్, నాగరాజు, శివతేజ, బాబు, అంజయ్య, రవి, రాకేష్, అజయ్, అన్వేష్, మహేష్, దావీద్, దిలీప్, తిరుపతి, రామచంద్రం తదితరులు ఉన్నారు.

# పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు గాడిపల్లి శ్రీనివాస్ కు వివాహ ఆహ్వాన పత్రిక అందజేత



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు గాడిపల్లి శ్రీనివాస్ కు ప్రముఖ వ్యాపారవేత్త చెబర్తి శ్రీనివాస్ విజయ దంపతులు కుమార్తె వివాహ ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది ఈ సందర్భంగా గాడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మా మిత్రుడు గుడాల శ్రీనివాస్ అయ్యప్ప మాల ధారణ సమయంలో విశేష పూజలు నిర్వహిస్తారని, భక్తి భావం కలిగిన వ్యక్తి అని అన్నారు.

# తుడుం దెబ్బ ఆధ్వర్యం లోఈనెల 28న మామడ తహసిల్దార్ కార్యాలయం ముట్టడి



**నిర్మల్ 'అక్టోబర్ 25:తెలంగాణ సేన న్యూస్ :** ఆదివాసుల దైవం భీమన్న ఆలయాన్ని కబ్జా చేస్తు, గిరిజనేతరుల దాడులను అరికట్టాల్సిన అధికారులే వారికి వతస్థ పలుకుతూ, మెజార్టీ జనాభా ఉందని విధంగా సపోర్ట్ చేయడంతో పాటు భీమన్న గుడి,రెండు ఎకరాల భూమిని వారికి అప్పజేలని అధికారులు చెస్తున్న ప్రయత్నలను అధికారులకు, గిరిజన నేతరులకు వ్యతిరేకంగా ఈనెల 28న తుడుం దెబ్బ కమిటీ ఆధ్వర్యంలోమామడ తాసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోవర్ధన్ పిలుపునిచ్చారు. 9 తెగలకు చెందిన ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు

# హ్యామ్ పథకంతో మారనున్న జడ్చర్ల రోడ్ల రూపురేఖలు

**తొలివిడతలో 20 రోడ్లను మంజూరు చేసిన ప్రభుత్వం**

**నవాబుపేటకు మూడు రోడ్లు.**

**బాలానగర్, రాజాపూర్ , జడ్చర్ల కు నాలుగు రోడ్ల చొప్పున మంజూరు.**

**మిడ్జిల్ కు మూడు ,ఊర్కొండకు రెండు రోడ్లను ఎంపిక చేసిన ప్రభుత్వం**

**ప్రస్తుతం పంచాయితీ రాజ్ ద్వారా వచ్చిన రోడ్లు**

**మలి విడత హ్యామ్ లో నియోజకవర్గానికి రానున్న మరిన్నిరోడ్లు**

**ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి**



**తెలంగాణ సేన న్యూస్ జడ్చర్ల :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హ్యామ్ రోడ్ల అభివృద్ధిలో భాగంగా జడ్చర్ల నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో తొలి విడతగా 20 రోడ్లపనులను ప్రభుత్వం మంజూరు చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఈ రోడ్లను ప్రభుత్వం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటుందని చెప్పారు. హ్యామ్ రోడ్ల పనులను చేపట్టడానికి తొలివిడతగా సర్కిల్ కు రూ.421 కోట్ల చొప్పున ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ రోడ్లు పంచాయితీరాజ్ శాఖ ద్వారా మంజూరు కాగా ఆర్ అండ్ బీ నుంచి కూడా మరిన్ని రోడ్లు మంజూరుకానున్నాయని వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి చేయాల్సిన రోడ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అనంతరం నియోజకవర్గంలో 20 రోడ్లను హైబ్రీడ్ యాన్యుటీమోడల్ (హ్యామ్) పథకంలో భాగంగా అభివృద్ధి చేయడానికి ఎంపిక చేసిందని శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. హ్యామ్ పథకంలో భాగంగా కొత్త రోడ్ల ఫార్మేషన్, సీసీ రోడ్లు, బీటీ రోడ్లను వేయడం జరుగుతుందన్నారు. హ్యామ్ తొలి విడతలో భాగంగా ప్రస్తుతం నవాబుపేట మండలంలో 3, బాలానగర్ మండలంలో 4, రాజాపూర్ మండలంలో 4, జడ్చర్ల మండలంలో 4, మిడ్జిల్ మండలంలో 3, ఊర్కొండ మండలంలో 2 రోడ్లను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని చెప్పారు. నవాబుపేట మండల పరిధిలో నవాబుపేట నుంచి లింగంపల్లి మీదుగా బాలానగర్ వెళ్లే రోడ్డు, రుద్రారం నుంచి కూచూరు మీదుగా మల్ రెడ్డిపల్లికి వెళ్లే రోడ్డు, నవాబుపేట నుంచి పోమాల్ మీదుగా కేశవరావుపల్లి కి వెళ్లే రోడ్డు నిర్మాణపనులు మంజూరు అయ్యాయని తెలిపారు. బాలానగర్ మండలంలో ఆర్ అండ్ బి రోడ్ నుంచి నేలబండతాండా, హేమాజీపూర్ మీదుగా బిల్డింగ్ తాండ వరకూ వెళ్లే రోడ్డు, జడ్పీ రోడ్ నుంచి బోడజంగంపేట్ మీదుగా అగ్రహారం పొట్లపల్లికి వెళ్లే రోడ్డు, బాలానగర్ నుంచి నందారం మీదుగా మోతీఘనపూర్ వెళ్లే రోడ్డు, బూర్గుల నుంచి లింగారం వెళ్లే 8 రోడ్లు ఈ పథకంలో ఎంపిక అయ్యాయని ఎమ్మెల్యే వెల్లడించారు. రాజాపూర్ మండలంలో 44వ నెంబర్ జాతీయ రహదారి నుంచి మ(గ్రి)బాయి తాండాకు వెళ్లే రోడ్డు, ఈద్గానిపల్లి జడ్పీ రోడ్డు నుంచి నాన్ చెరువు తాండా మీదుగా తిరుమలగిరి రోడ్ వరకూ వెళ్లే రోడ్డు, జాతీయ రహదారి నుంచి ముద్దిరెడ్డిపల్లి మీదుగా నందారం వరకూ వెళ్లే రోడ్డు, కుచ్చర్కల్ నుంచి ఖానాపూర్ వెళ్లే రోడ్డు నిర్మాణాలు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే జడ్చర్ల మండలంలోని గొల్లపల్లి క్రాస్ రోడ్ నుంచి ఈర్లపల్లికి వెళ్లే రోడ్డు, అల్వాన్ పల్లి నుంచి తంగెళ్లపల్లి మీదుగా నస్రుల్లాబాద్ కు వెళ్లే రోడ్డు, బాదేపల్లి నుంచి బూర్గుపల్లి మీదుగా పెద్దతాండా వరకూ వెళ్లే రోడ్డు, మహబూబ్ నగర్ ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి శివాలయం మీదుగా మంగలికుంట తాండాకు వెళ్లే రోడ్లు హ్యామ్ లో మంజూరు అయ్యాయని వివరించారు. మిడ్జిల్ మండలంలో రాణిపేట్ నుంచి దొన్నూరు సింగందొడ్డి మీదుగా తొమ్మిదిరేకుల జడ్పీ రోడ్ వరకూ వెళ్లే రోడ్డు, వాడ్యాల నుంచి వేముల మీదుగా వెల్జాల్ కు వెళ్లే రోడ్డు, వేముల నుంచి మసిగుండ్లపల్లి మీదుగా చెన్నంపల్లి వరకూ వెళ్లే రోడ్లు మంజూరు అయ్యాయని చెప్పారు. అదేవిధంగా ఊర్కొండ మండలంలో ముచ్చర్లపల్లి నుంచి రామిరెడ్డిపల్లి, బొమ్మరాసిపల్లి, జగబోయిన్ పల్లి మీదుగా వెల్జాల వరకూ వెళ్లే రోడ్డు, మాదారం నుంచి గుడిగానిపల్లి మీదుగా మల్లాపూర్ క్రాస్ రోడ్డు వరకూ వెళ్లే రోడ్లు కూడా హ్యామ్ పథకంలో ఎంపికయ్యాయని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. హ్యామ్ రోడ్లలో రెండో విడతలోనూ, ఆర్ అండ్ బీ శాఖ ద్వారా చేపట్టే హ్యామ్ రోడ్లలోనూ జడ్చర్ల నియోజకవర్గానికి మరిన్ని రోడ్ల నిర్మాణాలు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు

# సిరిసిల్ల మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలి

**ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**

**అమృత్ 2.0 కు సిరిసిల్ల మున్సిపాలిటీ ఎంపిక**







**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 25 (తెలంగాణ సేన) :** సిరిసిల్ల మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. అమృత్ 2.0 పథకం కింద సిరిసిల్ల మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ అమలుకు మొదటి కన్సల్టేటివ్ వర్క్ షాప్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వివిధ శాఖల అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ జీఐఎస్ సాంకేతికత ఆధారంగా బేస్ మ్యాప్స్, ల్యాండ్ యూజ్ మ్యాప్స్, మాస్టర్ ప్లాన్‌లు, అర్బన్ జియో-పోర్టల్ సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఇప్పటికే సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే పూర్తిచేయడంతో పాటు, సోషియో ఎకమిక్ సర్వే నిర్వహించినట్లు వెల్లడించారు. వివిధ జిల్లా శాఖ అధికారులు సంబంధిత వివరాలు మొత్తం అందజేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఆయా శాఖల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులకు చేసిన ప్రణాళికల వివరాలు అందించాలన్నారు. మాస్టర్ ప్లాన్ అమలుతో మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం, త్రాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ వంటి మౌళిక సదుపాయాలు మెరుగుపడతాయని వివరించారు. వారం రోజుల్లోగా వివిధశాఖల జిల్లా అధికారులు సంబంధిత డేటా, ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనుల వివరాలు అందజేయాలని సూచించారు. మాస్టర్ ప్లాన్ అమలులో సంబంధిత అధికారులందరూ భాగస్వామ్యం అవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జీ ఐ ఎస్ హబ్ డీటీసీపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్వినీ యాదవ్, డీ టీ సీ పీ వో వరంగల్ ఏడీ జ్యోతి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీటీసీపీవో అన్సారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం - రైమత్ నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు

**- జింకా గోపిచంద్ యాదవ్ చురుకైన పాత్ర.**



**తెలంగాణ సేన న్యూస్:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రైమత్ నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జింకా గోపిచంద్ యాదవ్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్నారు. టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) స్థాపన దశ నుంచే ఆయన పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ, ప్రతి ఎన్నికల సమయంలో అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తున్నారు.స్థానిక స్థాయిలో ప్రజల సమస్యలను పార్టీ వేదికగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్న జింకా గోపిచంద్ యాదవ్, పార్టీ కార్యకర్తల్లో విశేష ఆదరణను పొందారు.ప్రస్తుతం జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కు మద్దతుగా రైమత్ నగర్ డివిజన్‌లో ప్రతి బస్తీలో ఇంటింటి ప్రచారం చురుకుగా నిర్వహిస్తున్నారు. ప్రజలతో మమేకమై కేసీఆర్ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడమే కాక, మాగంటి గోపీనాథ్ చేసిన ప్రజా సేవలను గుర్తు చేస్తున్నారు.తన ప్రత్యేక శైలిలో ప్రజలతో మమేకమవుతూ, కార్యకర్తలకు ఉత్సాహం నింపుతూ ప్రచారాన్ని ముందుకు నడిపిస్తున్న జింకా గోపిచంద్ యాదవ్ మాట్లాడుతూ – "కేసీఆర్ నాయకత్వంలోని (బీ,ఆర్,ఎస్) ప్రభుత్వం ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమాన్ని చేర్చింది. ఆ సేవా సంకల్పాన్ని కొనసాగించాలంటే కారు గుర్తుకే ఓటు వేసి మాగంటి సునీత ని గెలిపించాలి"అని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

# ఊడుగుల ఓంప్రకాష్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బీసీ సంఘం నాయకులు



పూలమాల వేస్తున్న జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మాధన్నపేట గ్రామానికి చెందిన మాజీ యంపిటిసి ఊడుగుల రాంబాబు గౌడ్ కుమారుడు ఓంప్రకాశ్ అనారోగ్యంతో మరణించగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఓంప్రకాశ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు కడారి కుమారస్వామి, నర్సంపేట పట్టణ నాయకులు గిరగాని సాంబయ్య గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు చిలువేరు కొమ్మాలు, మారపాక రమేష్ ముదిరాజ్, మద్దెల సాంబయ్య గౌడ్, గోపగాని వెంకన్న గౌడ్, మచ్చిక రాజు గౌడ్, వక్కల రాజు లు పూలు వేసి నివాళులు అర్పించారు.

# జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కు రాజన్న ప్రసాదం అందజేసిన ఈఓ




**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 25 (తెలంగాణ సేన) :** జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గా అదనపు భాధ్యతలు స్వీకరించిన గరీమా అగ్రవాల్ ను వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి ప్రసాదం అందజేసారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ ను ఈఓ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల పురోగతిని ఈఓ జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కు వివరించారు.ఐఈ కార్యక్రమంలో %ూ% గంగాధర్ రెడ్డి, దత్తు, నరసయ్య, పరమేశ్వర్,%ం౨% బాబు వున్నారు.

# ప్రభుత్వం మక్క కొనుగోళ్ళను వెంటనే ప్రారంభించాలి

**టీఆర్ఎస్ నాయకురాలు పడకండి రమాదేవి**



**లోకేశ్వరం:అక్టోబర్ 25:తెలంగాణ సేన న్యూస్.:** లోకేశ్వరం, ముధోల్ నియోజకవర్గంలో మక్క కొనుగోళ్ళను వెంటనే ప్రారంభించాలని ముధోల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు పడకంటి రమాదేవి డిమాండ్ చేశారు. శనివారం రోజు లోకేశ్వరం మండలం పుస్పూర్ గ్రామంలో పర్యటించి రైతులతో కలిసి ముచ్చటించారు. అకాల వర్షాలతో పంట చేనులలో కల్లాలలో వద్ద మొక్కజొన్న పంటను పెట్టుకొని ప్రతిరోజు బిక్కు బిక్కుమని కాలం వెల్లదిస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జిల్లా కలెక్టర్ లోకేశ్వరం మండలంలో పర్యటించి మక్క కొనుగోళ్ళను వెంటనే ప్రారంభిస్తామని చెప్పినా ఇప్పటివరకు ప్రారంభించ లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వ హాయంలో అన్ని విధాలుగా రైతులను ప్రభుత్వం ముందు చూపుతో ప్రభుత్వం కొనుగోలును ప్రారంభించేదని ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తు మక్కా కొనుగోళ్లను ప్రారంభించడం జరగలేదని ఇప్పటికైనా వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని లేని పక్షంలో రైతులతో కలిసి ఉద్యమిస్తామని డాక్టర్ పడకంటి రమాదేవి అన్నారు

# చించాల,వడ్తల్ బీసీ జేఏసీ కార్యవర్గం ఎన్నిక



**ముధోల్, :25 అక్టోబర్ (తెలంగాణ సేన న్యూస్) :** ముధోల్:మండలంలోని చించాల, వడ్తల్ బీసీ జేఏసీ కార్యవర్గాన్ని ముధోల్ మండల ఉపాధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.చించాల, వడ్తల్ బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులుగా పీసర సాయినాథ్, సాయినాథ్ పటేల్, అధ్యక్షులుగా రఘువరన్,కార్పే రమేష్, ఉపాధ్యక్షులుగా గోనే సాయిలు, పీ.సాయి నాథ్,లక్ష్మణ్,లింగన్న, కోశాధికారిగా లచ్చారాం, నాగరాజు,ప్రధాన కార్యదర్శి బీ. సాయి నాథ్, క్షత్రి నరేష్,సహా కార్యదర్శిగా రాందాస్, నవీన్, సలహాదారు లుగా లక్ష్మణ్, భీమేంధర్, సాయినాథ్, వెంకటేష్, శీను సాయి ,భూమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు మాట్లాడుతూ బిసి జేఏసీ కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బిసి హక్కు లు,ఉద్యమానికి పోరాటం చేస్తామని తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులను శాలువాతో సన్మానించి మిఠాయిలను తినిపించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY తెలుగు దినపత్రిక
ఆదివారం 26-10 - 2025

# బాసర గంగపుత్రులను ఆదుకోవాలి

## గోదావరి నదిలో బోటు ప్రయాణాలను తక్షణమే ప్రారంభించాలి

## అధ్యక్షులుమోహన్



**బాసర:అక్టోబర్ 25:తెలంగాణ సేన న్యూస్. :** బాసర గ్రామంలో గల గంగపుత్రులను ప్రభుత్వం ఆదుకోవాలని గంగపుత్ర యువతరంంగిని నిర్మల్ జిల్లా అధ్యక్షులు మోహన్ విజ్ఞప్తి చేశారు, పవిత్ర పుణ్యక్షేత్రమైన సరస్వతి అమ్మవారి ఆలయం చేద్దామన్న గోదావరి తీరంలో బోటు ప్రయాణాలు నిలిపివేయడంతో గంగపుత్రులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, జిల్లా రెవెన్యూ పోలీస్ అధికారులు స్పందించి పేదవారైనా గంగపుత్రులపై జాలి చూపి బోటు ప్రయాణాలకు మార్గం చూపాలని ఈ సందర్భంగా కోరారు, కార్తీక మాసం ప్రారంభ నేపథ్యంలో ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి గోదావరి తీరంలో పుణ్య స్నానాలు ఆచరించి బోటులో గోదావరిలో షికారు చేసే అవకాశం ఉన్న దృశ్య మానవత్వ కోణంలో గంగపుత్రులపై జాలి చూపి బోటు ప్రయాణాలను ప్రారంభించాల్సిందిగా కోరారు ప్రారంభించాల్సిందిగా కోరారు,

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

## ఈఓ అన్వర్ అలీ



**ముధోల్:అక్టోబర్ 25:తెలంగాణ సేన న్యూస్.:** ముధోల్: పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని ముధోల్ గ్రామ పంచాయతీ ఈఓ అన్వర్ అలీ అన్నారు. శనివారం పారిశుధ్యం లో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామంలోని పలు కాలనీల్లో నెలకొన్న పిచ్చి మొక్కలను తొలగించామని తెలిపారు.గ్రామంలోని సమస్యలపై నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. ముఖ్యంగా మురికి కాలువల్లో నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు చెత్తను తీసి తరలించడం,నీటి సమస్యల పరిష్కారం,ఇంటింటికి వెళ్తూ చెత్త సేకరించడం,గ్రామంలోని ఆయా వీధుల్లో విద్యుత్ బల్బులను అమర్చడం నిరంతరంగా సాగుతోందని పేర్కొన్నారు.అదేవిధంగా కార్యాలయంలో సైతం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నామన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిగ్ బాస్ షోను ప్రభుత్వం నిషేధించాలి

## – తాండ బాలకృష్ణ గౌడ్



**తెలంగాణ సేన :** బిగ్ బాస్ షో ను వెంటనే నిషేధించాలని మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త తాండ బాలకృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం గజ్వేల్ లో తండా బాలకృష్ణ గౌడ్ మాట్లాడారు.టీవీలో ప్రసారం అవుతున్న బిగ్ బాస్ షోలో సన్నివేశాలు అసభ్యకరంగా ఉంటున్నాయని, దానిలో చూపిస్తున్న ఆటలు విలువలను నాశనం చేస్తున్నాయని ఆరోపించారు. మహిళా, ప్రజా సంఘాలు తమ పోరాటానికి అండగా ఉంటున్నాయన్నారు. బిగ్ బాస్ షో చూడడం వల్ల విద్యార్థులు, యువత పెడదోవ పడుతుందన్నారు. అసభ్యకరమైన సన్నివేశాలు చూపిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బిగ్ బాస్ షో ప్రసారాన్ని నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. బిగ్ బాస్ షో నిషేధించేంతా వరకు తమ పోరాటం ఆగదన్నారు.

# జాతీయ పశు వ్యాధులు నివారణ భాగంగా పశువులను పరిశీలించిన జిల్లా అధికారి జెడి కిరణ్ కుమార్



మహుబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన అక్టోబర్ 25 : మహుబుబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం లో జాతీయ పశు వ్యాధులు నివారణ లో భాగంగా మహుబాద్ జిల్లా అధికారి జెడి కిరణ్ కుమార్ చిన్న గూడూరు గ్రామంలో పశువులను పరిశీలించి వారు రైతులకు ఉచిత గాలికుంటావ్యాధి నిరోధక టీకాలు గురించి వివరించారు గాలి కుంట వ్యాధి ఒక అంటువ్యాదని అది వైరస్ వలన సోకుతుంది మన రాష్ట్రంలో ఎక్కువగా వస్తుంది

**వ్యాధి లక్షణాలు :** శరీర ఉష్ణోగ్రత104'F-106'f పెరిగి పశువులు నీరసించి పోతాయి

నోరు మరియు గిట్టలు మద్య బొబ్బలు ఏర్పడి అవి 24గంటలో చితికి పోయి పొక్కులు మరియు పుండ్లుగా మరి నొప్పి వల్ల పశువులు మేత నీరు తీసుకోక నిరచించి పొతాయి

**పాల దిగుబడి తగ్గుతుంది**

వ్యాధి సోకిన ఆవుల గేదెల పాలు త్రాగిన దూడలు మరణించే అవకాశం ఉంది

**నివారణ:** పశువులు పాకలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. 4నెలల వయసు దాటిన దుడలను మరియు పెద్ద పశువులకు చూడి పశువులకు ఏడాదికి రెండు సార్లు అనగా 6 నెలలోకోసారి వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలి .

**చికిత్స :** వ్యాధి సోకిన పశువులను వేరుచేసి పుండ్లను పొటాషియం ద్రావణంతో కడిగి నోటి పుండ్లకు బోరోగ్లిసరిన్ పూయాలి వెంటనే సమీప పశువైద్యుని సంప్రదించి తగిన అందించాలి. మాట్లాడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి డాక్టర్ బి రామచంద్ర, అసిస్టెంట్ వాల్య,పశుమిత్ర ఉషా. రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొండ లచ్చమ్మ కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ



**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని వేలిబెల్లి కి చెందిన కొండ లచ్చమ్మ అనారోగ్యంతో కాలం చెందారు వారి దశదిన కార్యక్రమం లో పాల్గొని లచ్చమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మి సురేందర్ వారి కుమారులు అక్షయ్ పాల్గొని వారి కుటుంబానికి ఆర్థిక సాయంను అందజేశారు ఈ కార్యక్రమానికి హాజరైన గ్రామ పార్టీ అధ్యక్షులు అల్లాడి రాజు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాట శ్రీనివాస్ వారి బంధువులు పాల్గొన్నారు

# సంచార జాతుల కళా ప్రదర్శనలు విజయవంతం చేయాలి

## – డాక్టర్ నరేష్ బాబు



**తెలంగాణసేన :** సంచార జాతుల కళా ప్రదర్శనలు విజయవంతం చేయాలని సామాజిక సమరసత వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరేష్ బాబు అన్నారు శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో డాక్టర్ నరేష్ బాబు మాట్లాడుతూ విముక్త సంచార జాతుల అభివృద్ధి మండలి సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో సంస్కృతి విలువలను అందించే సంచార జాతుల కళా ప్రదర్శనలు గజ్వేల్ సరస్వతి శివ మందిర్ లో ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించే సంచార జాతుల కళా ప్రదర్శనలు విజయవంతం చేయాలని కోరారు, వివిధ వర్గాలకు ఆశ్రిత కులాలకు కుల చరిత్రలు చెప్పే జీవనం గడిపే విముక్త సంచార జాతులు, సంచార జాతుల కలలు సమాజ చైతన్యానికి ఉపయోగపడ్డాయని, వాటిని ముందు తరాల వారికి తెలిపే విధంగా ఒక గొప్ప కార్యక్రమం గజ్వేల్ లో నిర్వహించడం జరుగుతుందని గజ్వేల్ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విద్యార్థులు యువత అలాగే సీనియర్ సిటిజన్స్, కుటుంబ సమేతంగా హాజరై ఈ సంచార జాతుల కళా ప్రదర్శన తిలకించాలని కోరారు, సంచార జాతుల జీవన విధానంపై ఒక పుస్తకం పాఠకులకు అందించాలన్నదే మా ఆలోచన అని అన్నారు.

# వంగర ఘటనపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశించాం : ప్రణవ్

## – బాలిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ప్రణవ్.

## – బాలిక మృతదేహాన్ని అడ్డుపెట్టుకొని శవ రాజకీయాలు చేయడం సిగ్గుచేటు..

## – ఓటు చోరీపై ఎలక్షన్ కమిషన్ కౌశిక్ రెడ్డి చంప చెళ్లుమనిపించింది.

## – కౌశిక్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడిన ప్రణవ్.



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 25:** శుక్రవారం నాడు భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో హుజురాబాద్ మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిత అనే బాలిక ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని,దీనిపై ఇప్పటికే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచారణకు ఆదేశించారని,నిదేదిక రాగానే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియజేశారు.బాలిక మృతదేహాన్ని అడ్డుపెట్టుకొని కౌశిక్ రెడ్డి చేసిన ధర్నా చూస్తే సభ్య సమాజం తలదించుకునేలా ఉందని,పాప చనిపోయి పుట్టెడు దుఃఖంలో తల్లిదండ్రులు ఉంటే దీన్ని కౌశిక్ రెడ్డి అదునుగాతీసుకొని పోస్ట్ మార్టం అయిన తర్వాత బాలిక మృతదేహాన్ని అంబేద్కర్ చౌరస్తాలో పెట్టి ధర్నా చేయడం నీచమైన రాజకీయమని,అప్పుడు ఓట్ల కోసం సెంటిమెంట్ వాడుకున్నాడని,ఇప్పుడు శవరాజకీయాలను కౌశిక్ రెడ్డి ప్రోత్సహిస్తున్నాడని ఇది సిగ్గు చేటని అన్నారు.కౌశిక్ రెడ్డి లాంటి దౌర్భాగ్యపు ఎమ్మెల్యే ను దేశంలో ఇంతవరకు చూడలేదని అన్నారు.కౌశిక్ రెడ్డికి అంతలా సహాయం చేయాలి అనుకుంటే నేరుగా అధికారులతో మాట్లాడి సహాయం చేయాలి కానీ ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం మంచిదికాదని అన్నారు.

**ఓటు చోరీపై అసత్యపు ప్రచారాలు మానుకో కౌశిక్ రెడ్డి...ప్రణవ్**

ఓటు చోరీ జరిగిందని ఆరోపించిన కౌశిక్ రెడ్డికి ఎన్నికల సంఘం గట్టిగా బుద్ధి చెప్పిందని,చెంప చెల్లుమనేలా సమాధానం ఇచ్చిందని ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి బుద్ధి మార్చుకోవాలని కోరారు.ఎన్నికల సంఘం గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇదే ఓట్లు ఆ అపార్ట్మెంట్ లో ఉన్నాయని సమాధానం ఇవ్వగా బిఆర్ఎస్ నాయకులు తెల్లమొహం వేశారని అన్నారు.

# విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

## ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పాటిల్



**భైంసా:అక్టోబర్ 25:తెలంగాణ సేన న్యూస్. :** విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు,ప్రభుత్వ డిగ్రీ కళాశాల భైంసా ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వటోలి గ్రామంలో తేదీ 25 అక్టోబర్ 31 వరకు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నారు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ అంటేనే సామాజిక సేవ అంకితభావం క్రమశిక్షణ నిస్వార్థ సేవ అన్నది ముఖ్య ఉద్దేశమని తెలిపారు, గ్రామాలకు వెళ్లి సేవ చేయడమఅనేటువంటిది అభినందనీయమనఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య మాట్లాడుతూ కళాశాల విద్యార్థులలో క్రమశిక్షణతో పాటు క్యాంపస్ టు విలేజ్ అన్న నినాదంతో గ్రామ చైతన్యంలో భాగంగా ఈ బటోలు గ్రామాన్ని ఎన్నుకొని గ్రామంలో విద్యార్థుల సేవలు ఏ విధంగా అవసరము అని తెలుసుకొని స్వచ్ఛభారత్ తో పాటు నాటడం మరియు సర్వే ద్వారా గ్రామంలో యువతలో సన్మార్గంలో లభిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్తలు అరె రాజు డాక్టర్ ఓం ప్రకాష్ , వైస్ ప్రిన్సిపాల్ రఘునాథ్ అలాగే సీపీడీసీ ప్రెసిడెంట్ డాక్టర్ నగేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, బాజీరావు పాటిల్, మనోజ్ గ్రామ మాజీ సర్పంచ్ సచిన్ ఈ కార్యక్రమంలో ఇంకా అధ్యాపకులు డా భీమ్రావు డా పిజిరెడ్డి యు రవికుమార్ డా శంకర్ గుంత సుధాకర్ డా సంతోష్ కుమార్ డా నహె దా డా కల్పన దివ్య రామ్మోహన్ సురేందర్ రాజయ్య మజర్ అబ్దుల్లా కిషన్ శ్రావణ్య అర్షియ ఉజ్మ వాహిద్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని , విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో 'జన వికాస'ది ప్రత్యేక స్థానం..!

## వృద్ధుల పట్ల ప్రేమతో మెలగడం ప్రతి ఒక్కరి బాధ్యత..!

## కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి.

## అనాధ వృద్ధులకు 25 కేజీల బియ్యం,నిత్యావసర సరుకులు పంపిణీ..!



**డోర్నకల్ తెలంగాణ సేన ప్రతినిధి :** సామాజిక సేవలో జన వికాసది ప్రత్యేకమైన స్థానమని,అనేక సేవలు చేస్తూ అందరి మెప్పు పొందిన ఘనత జన వికాసదని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి అన్నారు.మహబూబాబా జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని బాల వికాస సంస్థ కార్యాలయంలో మరిపెడ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర ఆధ్వర్యంలో అనాధ వృద్ధుల ఆదరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ బానోత్ రాంలాల్,సూర్య ఏజెన్సీస్ యాజమాని ఉప్పల కృష్ణమూర్తి మహాలక్ష్మి,ఉప్పల సత్యం కృష్ణవేణి,ఉప్పల నాగేశ్వరరావు మధులత,కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కొండం దశరథం,రాయల రవి ఉష లు ముఖ్య అతిథులుగా హాజరై సుమారుగా 38 మంది అనాధ వృద్ధులకు,ఇద్దరు వికలాంగులకు 25 కేజీల సన్న బియ్యం,నిత్యావసర సరుకులు,బట్టలు,దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం జన వికాస సంస్థ వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు.ప్రజలకు జన వికాస సంస్థ చేస్తున్న సేవలు ఆదర్శనీయన్నారు.కన్న తల్లిదండ్రులను బిడ్డలు వదిలేస్తున్న నేటి రోజుల్లో నిరాధారణకు గురైనవారిని అక్కున చేర్చుకొని సేవ చేస్తున్న జన వికాస సంస్థకు వారంతా రుణపడి ఉండాలన్నారు.పది మందికి సేవ చేసే భాగ్యం ఈ సంస్థ అనేక మందికి కల్పిస్తుండన్నారు.జన వికాస సంస్థ తన సేవలను మరింత విస్తృతం చేయాలని దీని ద్వారా ఎంతో మందికి లబ్ది చేకూరుతుందన్నారు. సంస్థ చేస్తున్న సేవలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. వృద్ధుల పట్ల ప్రేమ,బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం బాల వికాస తొర్రూరు సెంటర్ మేనేజర్ రామ, మరిపెడ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర మాట్లాడుతూ.. సంవత్సరానికి ఒకసారి అందరిని ఒకచోటకు చేర్చి వారి సాదక బాధలు అర్ధం చేసుకొని వారికి కావలసిన వస్తువులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మనం ఇలాంటి వారికి సహాయం చేయడం ఆనందనీయమని,ఇస్తూ ఉంటే వస్తూఉంటాయని బాలమ్మ చెప్పిన బాటలో మనమందరం నడుద్దామని వారు అన్నారు.దీనికి దాతల సహకారంతో స్వచ్ఛందంగా మా వాలంటీర్లు సేవ చేస్తున్నారని తెలిపారు.జన వికాస సేవలకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర,మండల సహ కోఆర్డినేటర్లు జుజ్జూరి ఉపేంద్ర, గుగులోత్ కవిత,విలేజ్ లీడర్లు జి.నీల,సమ్మక్క,గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో ఐక్యరాజ్యసమితి దినోత్సవ వేడుకలు

## కార్యక్రమాన్ని ప్రారంభించిన వైస్ ప్రెసిడెంట్ గోకా రామస్వామి



**తెలంగాణసేన :** వరంగల్ లోని కొత్తవాడ ప్రగతి హైస్కూల్ లో ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు చందర్ బాబు అధ్యక్షతన వరంగల్ లోని ప్రగతి హైస్కూల్ లో ఘనంగా నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఢిల్లీ సియుకెఎఐ వైస్ ప్రెసిడెంట్ గోకా రామస్వామి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధాన వక్తలు ప్రొఫెసర్, బోర్డు ఆఫ్ స్టడీస్ చరిత్ర మరియు పర్యాటక నిర్వహణ విభాగం చైర్మన్ కె. విజయ్ బాబు మాట్లాడుతూ విద్యే భవిష్యత్తును మలిచే శక్తి అని పేర్కొన్నారు. విద్య, సమానత్వం, ప్రపంచ శాంతి అభివృద్ధికి ఐక్యరాజ్యసమితి విలువలు ఎంత ముఖ్యమో వివరించారు. గౌరవ అతిథి రాష్ట్ర కన్వీనర్, యునైటెడ్ నేషన్స్ రిసోర్సెస్ సెంటర్ రాష్ట్ర కన్వీనర్ ధర్మ పురి రాజగోవింద్ మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థులు ప్రపంచ దృష్టితో ఆలోచించి స్థానిక స్థాయిలో బాధ్యతతో వ్యవహరిస్తే అది నిజమైన మార్పుగా సాధ్యమవుతుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు నందాల చందర్ బాబు మాట్లాడుతూ విద్య మనిషి వ్యక్తిత్వాన్నే కాకుండా దేశ భవిష్యత్తుని తీర్చిదిద్దే శక్తి అని అదేవిధంగా విద్యార్థులు శాంతి, మానవ సేవ, సహకారం వంటి విలువలను ఆచరించాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఎడ్యుకేషన్ షేప్స్ ద ఫ్యూచర్, వరల్డ్ పీస్ ప్రసంగాలు, సభ్యులపై చిత్ర లేఖనం ప్రదర్శనలు ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందారు. ఈ వేడుకలు విద్య, శాంతి, మానవతా విలువలకు అంకిత భావంతో స్ఫూర్తి దాయకంగా నిలిచిందని వ్యక్తులు పేర్కొన్నారు. అనంతరం జాతీయ గీతం ఆలపించి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు నందాల కవిత, రాణి, శ్రీనివాస్, పృధ్వీ, డి. రాజు, శైలజా, జ్యోతి, సంధ్య రాణి, స్వప్న, స్వాతి లతో పాటు విద్యార్థిని విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నగూడూరు మండలంలో నూతన బ్యాంకు,పోస్టాఫీస్ మంజూరు చేయాలి..

## కాంగ్రెస్ నేత రావుల రాంరెడ్డి వినతి..

## "ఆర్థిక లావాదేవీలు,పోస్టల్ సేవలు సులభతరం కావాలంటే ఈ రెండు సంస్థలు తప్పనిసరి" రావుల రాంరెడ్డి..

## మండల కేంద్రంగా ఉన్న చిన్నగూడూరులో ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవలు విస్తరించాలి..

## "ప్రజల తరఫున తక్షణ చర్యలు తీసుకోవాలి" జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ కు రాంరెడ్డి విజ్ఞప్తి..



**డోర్నకల్ తెలంగాణ సేన ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం నూతన బ్యాంకు మరియు పోస్టాఫీస్ మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ.. చిన్నగూడూరు మండల పరిధిలో అనేక గ్రామాలు ఉండి,జనాభా ఎక్కువగా ఉన్నా కూడా ఇప్పటి వరకు సరైన బ్యాంకు, పోస్టల్ సేవలు అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తమ ఆర్థిక లావాదేవీలు,ప్రభుత్వ పథకాల సబ్సిడీలు,పింఛన్లు, డబ్బు పంపకాలు వంటి పనుల కోసం సమీప పట్టణాలైన మహబూబాబాద్, మరిపెడ,తొర్రూరు,వంటి ప్రాంతాలకు వెళ్ళి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మండల స్థాయిలో బ్యాంకు, పోస్టా ఆఫీస్ లేని కారణంగా విద్యార్థులు, రైతులు, వృద్ధులు, మహిళలు, ఉద్యోగులు అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు.ఈ రెండు సంస్థలు స్థాపించబడితే స్థానిక ప్రజలకు మాత్రమే కాకుండా పరిసర గ్రామాల ప్రజలకు కూడా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే, బ్యాంకు మరియు పోస్టాఫీస్ ఏర్పాటు వల్ల ఆర్థిక లావాదేవీలు వేగవంతమవుతాయని, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని, ప్రభుత్వ పథకాల అమలు సులభతరం అవుతుందని తెలిపారు. చిన్నగూడూరు మండల ప్రజలు దీర్ఘకాలంగా ఈ సదుపాయాల కోసం ఎదురుచూస్తున్నారని గుర్తుచేస్తూ, ప్రజల తరఫున తక్షణ చర్యలు తీసుకొని నూతన బ్యాంకు మరియు పోస్టాఫీస్ మంజూరు చేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ని రావుల రాంరెడ్డి కోరారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**సైదాబాద్, అక్టోబర్ 25 :** సైదాబాద్ సింగరేణి కాలనీలోని నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్, యూత్ ఫర్ సేవా, సేఫ్ ఫౌండేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ నుండి జనరల్ ఫిజీషియన్, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్ వైద్యులు 300 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులు కూడా అందజేశారు. భాస్కర ఐ, డెంటల్ క్లినిక్ వైద్యులు డాక్టర్ వివేక్ ప్రజలకు దంత పరీక్షలు నిర్వహించారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లను అందజేశారు. ఈ శిబిరంలో జనహిత సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నరసింహమూర్తి, కృష్ణ మనోహర్, సేఫ్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ పావని, శ్రీను, వలీ సాహెబ్, యూత్ ఫర్ సేవా కోఆర్డినేటర్ అరుణ్, బస్తీ నాయకుడు సద్దాం, క్యాంప్ కోఆర్డినేటర్ నర్సింగ్ రావు, విక్రమ్, మల్లారెడ్డి ఫార్మసీ కళాశాల విద్యార్థులు వాలంటీర్ లుగా పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 26 - 10 - 2025

# స్వర్ణముఖి నదిలో నలుగురు గల్లంతు.. ఇద్దరు మృతదేహాలు లభ్యం



తిరుపతి జిల్లా వేదాంతపురంలో విషాదం నెలకొంది. స్వర్ణముఖి నదిలో ఈతకు దిగిన ఏడుగురు యువకులు నీటి ప్రవాహానికి గురయ్యారు. ఇసుక దిబ్బలపై ఆడుకుంటూ నీటిలో స్నానం చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తిరుపతి జిల్లా వేదాంతపురంలో విషాదం నెలకొంది. స్వర్ణముఖి నదిలో ఈతకు దిగిన ఏడుగురు యువకులు నీటి ప్రవాహానికి గురయ్యారు. ఇసుక దిబ్బలపై ఆడుకుంటూ నీటిలో స్నానం చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.ఈ ఏడుగురిలో విష్ణు, మణిరత్నం, కృష్ణ అనే ముగ్గురు యువకులు ప్రాణాలతో బయటపడగా.. నలుగురు గల్లంతయ్యారు. వరద నీటి ప్రవాహానికి కొట్టుకుపోయిన యువకుల్లో ప్రకాశ్ (17), చిన్నా (15), తేజూ (19), బాలు (16)గా పోలీసులు గుర్తించారు. వీరిలో ఇద్దరి మృతదేహాలను గుర్తించారు. గల్లంతైన ఇద్దరు యువకుల కోసం రెస్క్యూ టీం గాలింపు చర్యలు ముమ్మరం చేసింది. నదిలో ప్రస్తుతం వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో గాలింపు చర్యలకు ఆటంకం కలుగుతోంది.

# సన్నాలకు బోనస్ ఎప్పుడిస్తరు



గత సీజన్‌లో ప్రభుత్వం కొనుగోలు చేసిన సన్న వడ్లకు బోనస్ ఎప్పుడిస్తారని రైతులు కరీంనగర్ అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్‌ను ప్రశ్నించారు. కరీంనగర్ అదనపు కలెక్టర్‌ను ప్రశ్నించిన రైతులు గత సీజన్‌లో ప్రభుత్వం కొనుగోలు చేసిన సన్న వడ్లకు బోనస్ ఎప్పుడిస్తారని రైతులు కరీంనగర్ అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్‌ను ప్రశ్నించారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం రాయికల్, బొమ్మకల్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు అదనపు కలెక్టర్‌తోపాటు పలువురు అధికారులు వచ్చారు.ఈ సందర్భంగా రైతులు సన్నాలకు బోనస్‌పై నిలదీశారు. గతంలో కొన్న సన్న వడ్లకు బోనస్ క్వింటాల్‌కు రూ.500 ఇంత వరకు ఇవ్వకపోగా మళ్లీ ఇస్తామని ప్రచారం చేయడం ఏంటని ప్రశ్నించారు. ఐదు నెలలు గడిచినా బోనస్ ఇవ్వకుండా రైతులను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గత సీజన్‌లో సన్న వడ్ల బోనస్‌ను ఈ సీజన్‌తో కలిపి ఇస్తామని తెలిపారు.

# మాంసపు ముద్దలు, బూడిద కుప్పల్లా మృతదేహాలు

**కనిపెట్టేందుకు డీఎన్ఏ పరీక్షలే కీలకం**

**కర్నూలు బస్సు ప్రమాదంలో 19 మంది మృతి**

**మాంసపు ముద్దల్లా మారిన మృతదేహాలు**

**డీఎన్ఏ రిపోర్టుకు 48 గంటలకు పైనే సమయం పట్టే అవకాశం**



కర్నూలు బస్సు ప్రమాదంలో 19 మంది ప్రయాణికులు సజీవ దహనమైన సంగతి తెలిసిందే. వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలు మాంసపు ముద్దలుగా, బూడిద కుప్పల్లా మారిపోవటంతో ఏ మృతదేహం ఎవరిదో నిర్ధారించేందుకు డీఎన్?ఏ పరీక్షలే కీలకం కానున్నాయి. ఈ నివేదికలు రావడానికి 48 గంటలకు పైనే పట్టే అవకాశం ఉంది. అప్పటివరకూ మృతదేహాలను వారి కుటుంబీలకు అప్పగించటం సాధ్యం కాదు.ఈ మృతదేహాలను కర్నూలు వైద్య కళాశాల ఫోరెన్సిక్ హెచ్‌వోడీ డా.సాయిసుధీర్, డా.బ్రహ్మాజీ మాస్టారు, డా.నాగార్జున ఆధ్వర్యంలో ఆరుగురు ఫోరెన్సిక్ వైద్యులు, 10 మంది పీజీలు కలిసి డీఎన్ఏ పరీక్షల నిమిత్తం 19 మృతదేహాల నుంచి నమూనాలు తీయడంతో పాటు శవ పరీక్షలు చేశారు. డీఎన్?ఏ పరీక్షలకు అవసరమైన సాఫ్ట్ టిష్యూ (జీవకణం), ఎముక మూలుగ సహా ఇతర నమూనాలను ఫోరెన్సిక్ బృందాలు సేకరించాయి.ఆ నమూనాలను సరిపోల్చేందుకు మృతుల తల్లిదండ్రులు, పిల్లలు, తోబుట్టువుల్లో ఎవరో ఒకరి నుంచి రక్త నమూనాలను తీసుకోవాలి. ఇలా ఇప్పటివరకూ 12 మంది నుంచి నమూనాలను సేకరించారు. వీటన్నింటినీ డీఎన్ఏ పరీక్షలకు పంపించారు. వాటి నివేదికలన్నీ వచ్చిన తర్వాతే విశ్లేషిస్తారు. పరీక్షలు త్వరితగతిన పూర్తి చేయడానికి ఏపీ ఫోరెన్సిక్ ప్రయోగశాల డైరెక్టర్ జి.పాలరాజు నేతృత్వంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు.

**పది మందిని కాపాడిన టెకీ :** ప్రైవేటు బస్సు దగ్ధమైన ఘటనలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన హరీశ్‌కుమార్‌రాజు సమయస్ఫూర్తితో స్పందించి 10 మంది ప్రాణాలను కాపాడారు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న ఆయన హైదరాబాద్ వచ్చారు. తిరిగి గురువారం రాత్రి స్నేహితులు మణిదీప్, జ్ఞానేశ్?, వంశీలతో కలిసి కారులో బెంగళూరుకు బయలుదేరారు. అర్ధరాత్రి దాటాక చిన్నటేకూరు వద్ద రోడ్డుపై బస్సు నిలిపి ఉంది. లోపల నుంచి పొగలు వస్తుండటంతో ఏదో జరిగిందని భావించారు. కారును పక్కన నిలిపి అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.బస్సులో అప్పటికే మంటలు చెలరేగడంతో రాయితో కుడివైపు అద్దాన్ని పగులగొట్టారు. బస్సు లోపల ఉన్న 10 మంది ప్రయాణికులు ఆ అద్దాన్ని పూర్తిగా ధ్వంసం చేసి బయటకు రాగలిగారు. వారిలో మూడేళ్ల చిన్నారి కూడా ఉంది. తర్వాత పేలుడు సంభవించి బస్సు మొత్తం మంటల్లో చిక్కుకుంది. బస్సు నుంచి బయటపడిన వారిలో ఆరుగురికి గాయాలు కావడంతో, హరీశ్ తన స్నేహితుల సహకారంతో ఓ కారు యజమానిని వేడుకొని, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.

**ఆరుగురి ప్రాణాలకు అండగా :** అనంతపురం జిల్లా హిందూపురానికి చెందిన కారు డ్రైవర్ నవీన్ నంద్యాలకు వెళుతూ దారిలో చిన్నటేకూరు ప్రాంతంలో బస్సు ప్రమాదానికి గురికావడాన్ని గమనించారు. మంటల తీవ్రతను గమనించిన ఆయన వెంటనే అప్రమత్తమై, ప్రయాణికులను రక్షించేందుకు తనవంతు కృషి చేశారు. బస్సు నుంచి పలువురు బయటపడినా వారు తీవ్ర అస్వస్థతకు గురవడంతో వెంటనే ఆరుగురిని తన వాహనం ఎక్కించుకుని హుటాహుటిన కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించారు. మానవత్వం చాటుకున్న ఆయనను అందరూ అభినందించారు.

# అడవుల పరిరక్షణలో రాజకీయాలకు తావుండదు..



అంగుళం కబ్జా చేసినా వెంటనే చర్యలు తీసుకోండి.. పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలుఅడవులు జాతీయ ఆస్తి, వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అడవుల రక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. అంగుళం కబ్జా చేసినా వెంటనే చర్యలు తీసుకోండి.. పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలుఅడవులు జాతీయ ఆస్తి, వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అడవుల రక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. అడవులను రక్షించుకునే విషయంలో రాజకీయాలకు తావుండదని.. రాజీకి తావుండదని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా కొండపావులూరులోని %చీణహీూ% ఆవరణలో జరిగిన రాష్ట్ర స్థాయి అటవీ అధికారుల రెండు రోజుల వర్క్ షాప్‌లో అటవీ, పర్యావరణ శాఖ మంత్రి హోదాలో పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొని అడవుల సంరక్షణ, భవిష్యత్తు లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడవులు జాతి సంపద అని, ప్రతి అంగుళం అమూల్యమైనదని తెలిపారు.అడవుల రక్షణ విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు మార్గదర్శకం చేస్తున్నారని పవన్ కల్యాణ్ అన్నారు. అటవీ శాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది, అధికారులు కూడా అటవీ భూములను రక్షించే విషయంలో పకడ్బందీ వ్యూహంతో ముందుకు వెళ్లాలని పవన్ కళ్యాణ్ సహయాంలో అటవీ శాఖ మంత్రిగా ఉన్న వ్యక్తే తన సొంత ఇలాకాలోని అటవీ భూములను ఇష్టానుసారం ఆక్రమించుకుంటే, నాడు అధికారులు ఎందుకు స్పందించలేదో నాకు ఇప్పటికీ అర్థం కావడం లేదన్నారు. అలాంటి తప్పిదాలు కూటమి ప్రభుత్వంలో జరగడానికి వీల్లేదని, పార్టీలు, వ్యక్తులకు అతీతంగా అటవీ భూమి అంగుళం కబ్జా అయినా వేగంగా స్పందించాల్సిన బాధ్యతను అటవీ అధికారులు తీసుకోవాలని చెప్పారఎన్ఐఆర్డీలోని నక్షత్ర వనాన్ని పరిశీలించి, జమ్మి చెట్టు నాటిన పవన్ కల్యాణ్అటవీ శాఖలో విభిన్నమైన బాధ్యతలు పంచుకోవడానికి సరిపడినంత సిబ్బంది లేరని ప్రతి సమీక్షలోనూ అధికారులు నా దృష్టికి తీసుకువస్తున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సమస్య అధిగమించడానికి ఉన్న మార్గాలను కేబినెట్ ముందు ఉంచామన్నారు. సిబ్బంది నియామకం వ్యవహారంలో పూర్తి స్థాయి పారదర్శకత పాటించాలని సూచించారు. ఎలాంటి సిఫార్సులకు తావివ్వవదన్నారు. అడవుల్ని సంరక్షించాలంటే అటవీ శాఖ అధికారుల భద్రత ప్రధానమైనదని తెలిపారు. అటవీ సిబ్బంది భద్రత పట్ల కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయి స్పష్టతతో ఉందన్నారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులను ఇబ్బందిపెట్టినా, దాడులకు పాల్పడినా అది ఏ స్థాయి వ్యక్తులైనా వారిని ఉపేక్షించమని.. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధి నిర్వహణలో ఇబ్బందులు ఉంటే వ్యక్తిగతంగా తనను కలిసి సమస్యను చెప్పాలని కోరారు. శ్రీశైలం ఘటన తన దృష్టికి వచ్చిన వెంటనే నిజానిజాలు తెలుసుకున్నానని అన్నారు. సిబ్బందికి తగిన న్యాయం జరిగేలా చూశామని తెలిపారు. విధి నిర్వహణ విషయంలో ఎలాంటి భయాలకు తావివ్వవద్దని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా 22 శాతం భూ భాగంలో నోటిపై చేసిన అడవులు ఉన్నాయని పవన్ కల్యాణ్ అన్నారు. డి-నోటిఫై చేసిన దానితో కలిపితే మొత్తం 31 శాతంగా ఉండవచ్చు అని అంచనా.. అయితే ఉన్న అడవుల్లో ఎంత పచ్చదనం ఉంది? ఆక్రమణల నేపథ్యంలో ఎంత శాతం అడవులు మిగిలాయి అన్నది ప్రశ్నార్థకంగా ఉందన్నారు. దీనిపై సమగ్ర సర్వే చేసి ఇతర శాఖలను సమన్వయం చేసుకుని అటవీ భూములను స్వాధీనం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఆక్రమణలు ఎక్కడ ఉన్నా, చేసింది ఎవరైనా ఉపేక్షించవద్దని స్పష్టం చేశారు. 2047 నాటికి రాష్ట్ర భూ భాగంలో 50 శాతం పచ్చదనంతో నిండేలా పని చేయాలన్నారు. దీనికి ప్రజల భాగస్వామ్యం అవసరమని.. భావితరాలకు పచ్చదనాన్ని పెంపొందించేలా చైతన్యవంతులను చేస్తేనే లక్ష్యాన్ని చేరుకోగలమని అన్నారు%మానవులు జంతువుల సంఘర్షణను అరికట్టేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని పవన్ కల్యాణ్ సూచించారు. రాష్ట్ర సరిహద్దు జిల్లాలు అయిన చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో మదపుటేనుగుల సంచారం ఎక్కువగా ఉందని తెలిపారు. చిత్తూరు జిల్లాలో సమస్య పరిష్కారానికి కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు తీసుకువచ్చామని తెలిపారు. శ్రీకాకుళంలో తొమ్మిది ఆడ ఏనుగులు సంచరిస్తున్నట్టు సమాచారం ఉందన్నారు. ఇవి ఒడిశా నుంచి వచ్చాయని.. ఒడిశాలో మైనింగ్ పెరిగిపోవడంతో అవి ఇటు వైపు వలస వచ్చినట్టు తెలుస్తోందన్నారు. మన రాష్ట్రంలో అవి తిరుగుతున్న ప్రాంతం మొత్తం పంట పొలాలున్న ప్రాంతమని.. ఈ సమస్య పరిష్కారానికి అవసరమైతే ఒడిశా ప్రభుత్వంతో మాట్లాడి వాటిని తిరిగి మళ్లించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అడవుల సంరక్షణ, ప్రకృతి పరిరక్షణ, గిరిజనుల కోసం ఏదైనా చేయాలన్న తపన, నిబద్ధతతో పని చేయాలని ముందుకు వచ్చే అధికారులకు కూటమి ప్రభుత్వం తరఫున మావంతు సహకారం అందిస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు. అడవులను కాపాడుకుంటూ, జీవ వైవిధ్యాన్ని పెంపొందించుకుంటూ పచ్చని హరితాంధ్రప్రదేశ్ నిర్మిద్దాం" అన్నారు.

# పంటలు వర్షార్పణం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శుక్రవారం కురిసిన వర్షానికి పంటలు దెబ్బతిన్నాయి.



వరి ధాన్యం తడవగా, పత్తి, మిర్చి పంటలు సైతం నష్టపోయారు. సిద్దిపేట మారెట్ యార్డులో ఆరబోసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. నేల వాలిన కోత దశలోని పైరుపలుచోట్ల నల్లబడ్డ పత్తి, మిర్చికి దెబ్బప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలునమస్తే న్యూస్‌నెట్‌వర్క్, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శుక్రవారం కురిసిన వర్షానికి పంటలు దెబ్బతిన్నాయి. వరి ధాన్యం తడవగా, పత్తి, మిర్చి పంటలు సైతం నష్టపోయారు. సిద్దిపేట మారెట్ యార్డులో ఆరబోసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. వారం క్రితం మార్కెట్ యార్డుకు ధాన్యం తెచ్చినా కాంటా వేయకపోవడంతో వర్షానికి తడిసిందని రైతులు వాపోయారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలుచోట్ల కొనుగోలుకేంద్రాల్లోపోసినధాన్యంపూర్తిగా తడిసిపోయింది.చాలాచోట్ల కొనుగోలుకేంద్రాలుప్రారంభించకపోవడంతోఆరబోసిన ధాన్యమంతా వరదకు కొట్టుకుపోయింది. పది రోజుల వ్యవధిలో రెండుసార్లు ధాన్యం తడిసినట్టు రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల వద్ద తడిసిన ధాన్యాన్ని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరిశీలించారు. నిజామాబాద్ జిల్లా నస్రుల్లాబాద్, బీర్కూర్, నాగిరెడ్డిపేట, లింగంపేట, ధర్పల్లి, మాక్లూర్ తదితర మండలాల్లో రోడ్లు, కల్లాలపై ఆరబెట్టినవడ్లువర్షానికి కొట్టుకు పోయాయి.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారీ వర్షానికి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కోత దశలో ఉన్న వరినేలవాలపోవడంతోపాటు పలు చోట్ల నీట మునిగింది. పత్తి పైరు వర్షాలకుపూర్తిగాదెబ్బతిన్నది. పత్తికాయలు నల్లబడటంతో అపార నష్టం వాటిల్లింది.మిర్చి పైరు నేలవాలింది. ఆరబోసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులునానాఅవస్థలు పడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కురిసిన వర్షానికిధాన్యంతడిసి ముద్దయ్యింది. పలుచోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో ధాన్యం తడిసి, మొలకలు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలు దెబ్బతిన్నందున తమను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# గురుకులంలో టెన్త్ విద్యార్థిని ఆత్మహత్య

**హనుమకొండ జిల్లా వంగరలో ఘటన**

**ప్రిన్సిపాల్, టీచర్లు వేధింపులే కారణమన్న తల్లిదండ్రులు**

**శ్రీవర్షితది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే: ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి**

**హుజూరాబాద్‌లో భారీ నిరసన ర్యాలీ, రాస్తారోకో**

**మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే 50 వేల సాయం**



గురుకులంలో పదోతరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని పీవీ రంగారావు తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం జరిగింది. గురుకులంలో పదోతరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని పీవీ రంగారావు తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం జరిగింది. ఈ ఘటనపై ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హుజూరాబాద్‌లో ఆందోళనకు దిగారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని, ఇందుకు బాధ్యత వహించిన సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గ్రామస్థుల కథనం ప్రకారం వివరాలు ఇలా.. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం రాంపూర్‌కు చెందిన మమత, తిరుపతి దంపతుల కూతురు శ్రీవర్షిత (15) వంగరలోని పీవీ రంగారావు తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో పదోతరగతి చదువుతున్నది. దీపావళి సెలవులకు వెళ్లిన శ్రీ వర్షిత ఈ నెల 23న తిరిగి పాఠశాలకు వచ్చింది.శుక్రవారం ఉదయం పాఠశాల సిబ్బంది సెల్‌ఫోన్ నుంచి ఆమె తల్లిదండ్రులకు ఫోన్ చేసింది. తనను వెంటనే తీసుకెళ్లాలని, ఇకడ ఉండలేనని మొరపెట్టుకున్నది. దీంతో తల్లిదండ్రులు తీసుకెళ్లేందుకు పాఠశాలకు వస్తున్నట్టు బదులిచ్చారు. ప్రార్థనా సమయం కావడంతో విద్యార్థులంతా బయటకు రాగా, శ్రీవర్షిత కనిపించలేదు. దీంతో డార్మెటరీ హాల్‌కు వెళ్లి చూడగా చున్నీతో ఉరేసుకొని విగత జీవిలా కనిపించింది. వెంటనే ఉపాధ్యాయులుఆమె తల్లిదండ్రులు, పోలీసులకు సమాచారమిచ్చారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల వేధింపుల వల్లే తన కూతురు ఆత్మహత్యకు పాల్పడిందని తల్లిదండ్రులు ఆరోపించారు. తండ్రి తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.సర్కార్‌దే బాధ్యత: ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిద్యార్థిని శ్రీవర్షితది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. శ్రీవర్షిత మృతదేహాన్ని కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లోని ఏరియా దవాఖానకు పోస్టుమార్టం కోసం తరలించగా, ఎమ్మెల్యే అక్కడికి చేరుకొని విద్యార్థిని తల్లిదండ్రులను ఓదార్చారు. మృతికి గల కారణాలు తెలుసుకున్నారు. పోస్టుమార్టం అనంతరం వర్షిత మృతదేహంతో ఏరియా దవాఖాన నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చారు. రోడ్డుపై బైఠాయించి ఆందోళనకదిగారు.ఈసందర్భంగాఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రిన్సిపాల్ వేధింపులు భరించలేక విద్యార్థిని మరణించిందని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యాశాఖను తన ఆధీనంలో పెట్టుకొని పేద విద్యార్థులకు న్యాయం చేయాల్సింది పోయి వారి ఆత్మహత్యలకు కారణమవుతున్నారని మండిపడ్డారు. రేవంత్ అసమర్థ పాలనతోనే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, శ్రీవర్షిత ఆత్మహత్యకు కారణమైన ప్రిన్సిపాల్‌ను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆమె కుటుంబానికి 50 వేల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే అందజేశారు.

# గిరిజన విద్యార్థినులను కరిచిన ఎలుకలు గురుకులంలో ఎనిమిది మంది ఇంటర్ విద్యార్థినులను ఎలుకలు కరిచాయి.



కాగా మరికొందరు స్కిన్ ఎలర్జీ సమస్యతో బాధపడుతున్నారు. ఎనిమిది మందికి గాయాలుమరికొందరికి స్కిన్ ఎలర్జీమెదక్ జిల్లా నారాయణపూర్ గురుకుల కళాశాలలో ఘటనఎలుకల సమస్య తీవ్రంగా ఉందన్న ప్రిన్సిపాల్‌కోతులు, పాములు కూడా వస్తున్నాయని ఆవేదన గురుకులంలో ఎనిమిది మంది ఇంటర్ విద్యార్థినులను ఎలుకలు కరిచాయి. కాగా మరికొందరు స్కిన్ ఎలర్జీ సమస్యతో బాధపడుతున్నారు. ఈ ఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం నారాయణపూర్ సమీపంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాలికల)లో శుక్రవారం చోటుచేసుకున్నది. వివరాలు ఇలా.. గురుకుల పాఠశాలలో వసతి గృహం గురువారం రాత్రి భోజనం తరువాత విద్యార్థినులంతా నిద్రపోయారు. శుక్రవారం ఉదయం లేచిన తరువాత ఎనిమిది మందికి ఎలుకలు కరిచిన గాయాలు ఉన్నాయి. వీరితోపాటు మరికొందరికి చర్మ సంబంధిత సమస్యలు వచ్చాయి. హాస్టల్ సిబ్బంది వీరిని నర్సాపూర్ ఏరియా ప్రభుత్వదవాఖానకు తరలించి ప్రథమ చికిత్స చేయించారు.ఎలుకలు నన్ను కూడా వదలడం లేదు..హాస్టల్‌లో ఎలుకల బెడద విపరీతంగా ఉన్నదని పాఠశాల ప్రిన్సిపాల్ లలితాదేవిని తెలిపారు. రాత్రి సమయంలో తనపై నుంచి కూడా ఎలుకలుపాకుతున్నాయని పేర్కొన్నారు. ఎలుకలే కాకుండా కోతులు కూడావిద్యార్థినులనుగీరాయని తెలిపారు.ఎలుకలుకరిచిన విద్యార్థినులను ప్రభుత్వ దవాఖానలో ప్రథమ చికిత్స చేయించినట్టు చెప్పారు. హాస్టల్‌లో 540 మంది ఉండగా, వారికి సరిపడా వసతులు లేవని తెలిపారు. నిద్రించడానికి స్థలం కూడా లేదని చెప్పుకొచ్చారు. హాస్టల్ పొలాల మధ్య, అటవీ ప్రాంతంలో ఉండటం వల్ల ఎలుకలు ఎక్కువగా వస్తున్నాయని పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం పాఠశాల ఆవరణలోకి మూడు పాములు వచ్చినట్టు చెప్పారు. హాస్టల్ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY


# 2వ తేదీన జన్మించిన వారి జీవితం ఎలా ఉంటుందో తెలుసావారి క్యారెక్టర్ ఇదేనంట!











న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం. న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం. న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం.

1 / 5

సంఖ్యాశాస్త్రం ప్రకారం రెండో తేదీన జన్మించిన వారు చాలా మొండిగల వ్యక్తులంట. అంతే కాకుండా తమకు నచ్చినది ఏదైనా సరే వదులుకోవడానికి అస్సలే ఇష్టపడరంట. అంతే కాకుండా వీరికి కోపం చాలా ఎక్కువగా ఉండటమే కాకుండా ధైర్యంకూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు సంఖ్యాశాస్త్ర నిపుణులు. సంఖ్యాశాస్త్రం ప్రకారం రెండో తేదీన జన్మించిన వారు చాలా మొండిగల వ్యక్తులంట. అంతే కాకుండా తమకు నచ్చినది ఏదైనా సరే వదులుకోవడానికి అస్సలే ఇష్టపడరంట. అంతే కాకుండా వీరికి కోపం చాలా ఎక్కువగా ఉండటమే కాకుండా ధైర్యంకూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు సంఖ్యాశాస్త్ర నిపుణులు.

2 / 5

అలాగే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల ఎప్పుడూ కొత్త విషయాలను నేర్చుకోవడానికే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తారంట. అంతే కాకుండా వీరు ఏ రంగంలో ఉన్నా సరే మంచి పురోగతి సాధిస్తారు. వీరికి అదృష్టం కూడా ఎక్కువే ఉంటుందని చెప్తున్నారు నిపుణులు. అలాగే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల ఎప్పుడూ కొత్త విషయాలను నేర్చుకోవడానికే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తారంట. అంతే కాకుండా వీరు ఏ రంగంలో ఉన్నా సరే మంచి పురోగతి సాధిస్తారు. వీరికి అదృష్టం కూడా ఎక్కువే ఉంటుందని చెప్తున్నారు నిపుణులు.

3 / 5

అదే విధంగా రెండో తేదీలో జన్మించిన వారు తమ జీవితంపై ఒక మంచి క్లారిటీతో ఉంటారంట. ముందే తమ భవిష్యత్తుగు సంబంధించిన ప్రణాళిక రూపొందించుకొని దాని ప్రకారం ముందుకు సాగుతారంట. అంతే కాకుండా ఈ తేదీలో జన్మించిన వారికి కష్టపడే తత్వ కూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. చిన్న చిన్న విషయాలకే అస్సలే తొందరపడంట. అదే విధంగా రెండో తేదీలో జన్మించిన వారు తమ జీవితంపై ఒక మంచి క్లారిటీతో ఉంటారంట. ముందే తమ భవిష్యత్తుగు సంబంధించిన ప్రణాళిక రూపొందించుకొని దాని ప్రకారం ముందుకు సాగుతారంట. అంతే కాకుండా ఈ తేదీలో జన్మించిన వారికి కష్టపడే తత్వ కూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. చిన్న చిన్న విషయాలకే అస్సలే తొందరపడంట.

4 / 5

రెండో తేదీన జన్మించిన వారు చాలా మంచి స్వభావం కలిగి ఉంటారంట. వీరు తమ జీవితంలో చాలా కష్టపడతారంట. కానీ విజయం త్వరగా రాదు. అయితే, ఒకసారి విజయం వస్తే.. అది శాశ్వతం. వారి జీవితం నిశ్శబ్ద విజయయాత్ర లాంటిది. కళాత్మకం కాకపోయినా, అది నిబద్ధతతో నిండి ఉంటుందని వారు తెలులుతున్నారు. వీరు చాలా సహనంగా ఓపికగా ఉంటారంట. రెండో తేదీన జన్మించిన వారు చాలా మంచి స్వభావం కలిగి ఉంటారంట. వీరు తమ జీవితంలో చాలా కష్టపడతారంట. కానీ విజయం త్వరగా రాదు. అయితే, ఒకసారి విజయం వస్తే.. అది శాశ్వతం. వారి జీవితం నిశ్శబ్ద విజయయాత్ర లాంటిది. కళాత్మకం కాకపోయినా, అది నిబద్ధతతో నిండి ఉంటుందని వారు తెలులుతున్నారు. వీరు చాలా సహనంగా ఓపికగా ఉంటారంట.

# గృహ ప్రవేశం రోజు అస్సలే ఈ తప్పులు చేయకూడదంట చేస్తే అంతే ఇక



వ్యక్తులపై, కుటుంబంపై వాస్తు అనేది చాలా ఎఫెక్ట్ చూపిస్తుంటుంది. అందుకే వాస్తు బాగుండేలా చూసుకోవాలని చెబుతుంటారు. లేకపోతే చాలా కష్టాలు నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. వాస్తు శాస్త్ర నియమాలు సరిగ్గా పాటిస్తే మంచి ఫలితాలు పొందడమే కాకుండా, చాలా శుభప్రదంగా కూడా ఉంటుంది. కాబట్టి పండితులు తప్పకుండా వాస్తు నియమాలు పాటించాలని చెబుతుంటారు. ముఖ్యంగా కొత్తగా ఇల్లు నిర్మించుకునే సమయంలో లేదా, కొత్త ఇంట్లోకి గృహ ప్రవేశం చేయబోతున్న సమయంలో చాలా జాగ్రత్తగా వాస్తు నియమాలు పాటించాలంట. లేకపోతే మీరు చేసే ఈ చిన్న తప్పులే భవిష్యత్తులో మీ ఇంటి ఆనందాన్ని, శ్రేయస్సును దూరం చేసే అవకాశం ఉండటమే కాకుండా, అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట. అందుకే అసలు గృహ ప్రవేశం చేస్తున్నప్పుడు ఎలాంటి తప్పులు చేయకూడదో ఇప్పుడు తెలుసుకుందాం. ముఖ్యంగా కొత్తగా ఇల్లు నిర్మించుకునే సమయంలో లేదా, కొత్త ఇంట్లోకి గృహ ప్రవేశం చేయబోతున్న సమయంలో చాలా జాగ్రత్తగా వాస్తు నియమాలు పాటించాలంట. లేకపోతే మీరు చేసే ఈ చిన్న తప్పులే భవిష్యత్తులో మీ ఇంటి ఆనందాన్ని, శ్రేయస్సును దూరం చేసే అవకాశం ఉండటమే కాకుండా, అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట. అందుకే అసలు గృహ ప్రవేశం చేస్తున్నప్పుడు ఎలాంటి తప్పులు చేయకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.గృహ ప్రవేశం చేస్తున్న వారు వాస్తు శాస్త్రం ప్రకారం ఆ రోజు నీలి రంగు దుస్తులు లేదా నలుపు రంగు దుస్తులను అస్సలే ధరించకూడదంట. వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం రోజు ఈ రంగు దుస్తులు ధరించడం శుభ ప్రదం కాదు అంటున్నారు పండితులు. గృహ ప్రవేశం చేస్తున్న వారు వాస్తు శాస్త్రం ప్రకారం ఆ రోజు నీలి రంగు దుస్తులు లేదా నలుపు రంగు దుస్తులను అస్సలే ధరించకూడదంట. వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం రోజు ఈ రంగు దుస్తులు ధరించడం శుభ ప్రదం కాదు అంటున్నారు పండితులు.అదే విధంగా నూతన గృహ ప్రవేశం రోజున మరో తప్పు కూడా అస్సలే చేయకూడదంట. మీరు వాస్తు శాస్త్రాన్ని నమ్మినట్లు అయితే ఈ రోజున అస్సలే కుటుంబ సభ్యులు ఎవరూ కూడా ఖాళీ చేతులతో ఇంట్లోకి ప్రవేశించకూడదంట. కుటుంబ సభ్యులందరి చేతుల్లో బియ్యం, పండ్లు, పూల వంటివి ఉండాలంట. ఇది చాలా మంచిఫలాలితాలను ఇస్తుందంట. అదే విధంగా నూతన గృహ ప్రవేశం రోజున మరో తప్పు కూడా అస్సలే చేయకూడదంట. మీరు వాస్తు శాస్త్రాన్ని నమ్మినట్లు అయితే ఈ రోజున అస్సలే కుటుంబ సభ్యులు ఎవరూ కూడా ఖాళీ చేతులతో ఇంట్లోకి ప్రవేశించకూడదంట. కుటుంబ సభ్యులందరి చేతుల్లో బియ్యం, పండ్లు, పూల వంటివి ఉండాలంట. ఇది చాలా మంచిఫలాలితాలను ఇస్తుందంట.అలాగే వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం చేసేటప్పుడు తప్పకుండా కుడి పాదాన్నే ముందు పెట్టాలంట. ఎట్టి పరిస్థితుల్లో ఎడమకాలు పెట్టి గృహ ప్రవేశం చేయకూడదంట. కుడి పాదం పెట్టి కొత్త ఇంట్లోకి అడుగు పెట్టడం వలన అనేక శుభ ఫలితాలు కలుగుతాయంట. అలాగే వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం చేసేటప్పుడు తప్పకుండా కుడి పాదాన్నే ముందు పెట్టాలంట. ఎట్టి పరిస్థితుల్లో ఎడమకాలు పెట్టి గృహ ప్రవేశం చేయకూడదంట. కుడి పాదం పెట్టి కొత్త ఇంట్లోకి అడుగు పెట్టడం వలన అనేక శుభ ఫలితాలు కలుగుతాయంట.అలాగే గృహ ప్రవేశం చేసే రోజు గోమాతను ఇంటిలోకి ముందుగా ప్రవేశ పెట్టడం వలన అన్ని విధాలుగా కలిసి వస్తుందంట. అంతే కాకుండా ఈ రోజు మీ ఇంటి ఆడపిల్లకు బట్టలు పెట్టి, ఆమెకు బియ్యం పోయడం పూజించడం కూడా చాలా శుభప్రదం అంటున్నారు పండితులు. అలాగే గృహ ప్రవేశం చేసే రోజు గోమాతను ఇంటిలోకి ముందుగా ప్రవేశ పెట్టడం వలన అన్ని విధాలుగా కలిసి వస్తుందంట. అంతే కాకుండా ఈ రోజు మీ ఇంటి ఆడపిల్లకు బట్టలు పెట్టి, ఆమెకు బియ్యం పోయడం పూజించడం కూడా చాలా శుభప్రదం అంటున్నారు పండితులు.



# వర్షాకాలంలో ఈ ఆహారాన్ని తింటే ఫుడ్ పాయిజన్ అయ్యే ప్రమాదం పొంచి ఉంది సుమా

వర్షాకాలంలో వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. అయితే ఈ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం కూడా ముఖ్యం. ఈ సీజన్‌లో ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం చాలా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో వర్షాకాలంలో కొన్ని రకాల ఆహారపదార్థాలను తినవద్దు. ఎందుకంటే కొన్ని రకాల ఆహార పదార్థాలను తినడం వలనా ఆరోగ్యానికి హానికరమ. వర్షాకాలం ఆహ్లాదంగా, చల్లగా ఉంటుంది. అయితే ఈ కాలంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సమయంలో గాలిలో తేమ పెరుగుతుంది. ఇది బ్యాక్టీరియా , ఫంగస్ పెరుగుదల ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే వర్షాకాలంలో ఆహారం త్వరగా చెడిపోతుంది. ఫుడ్ పాయిజనింగ్, డయేరియా, టైఫాయిడ్, కలరా వంటి ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. ఈ సీజన్‌లో ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే వర్షాకాలంలో కనిపించిన ప్రతిదీ తినడం సరైనది కాదు. కనుక వర్షాకాలంలో ఏ ఆహారపదార్థాలను తినకూడదో నిపుణుల సలహా ఏమిటో తెలుసుకుందాం.. తద్వారా ఆరోగ్యంపై ఎటువంటి చెడు ప్రభావం ఉండదు. ఫుడ్ పాయిజనింగ్‌ను నివారించవచ్చు. ఫుడ్ పాయిజనింగ్ అంటే ఏమిటి? ఫుడ్ పాయిజనింగ్ అనేది కలుషితమైన లేదా బ్యాక్టీరియా సోకిన ఆహారం లేదా నీటిని తీసుకోవడం వల్ల సంభవించే సాధారణ సమస్య. అదే సమయంలో ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్య. ఇది సాధారణంగా వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, జ్వరం, బలహీనత వంటి సమస్యలను



కలిగిస్తుంది. వర్షాకాలం , వేసవి కాలంలో దీని ప్రమాదం మరింత పెరుగుతుంది. ఎందుకంటే తేమ, వేడి కారణంగా బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది. దీనిని ఎలా నివారించాలో నిపుణులు చెప్పిన విషయాలు తెలుసుకుందాం. నిపుణులు ఏమంటున్నారు? వర్షాకాలంలో వాతావరణం మారుతుందని, దీనివల్ల బ్యాక్టీరియా పెరిగే అవకాశాలు ఉంటాయని గంగారామ్ హాస్పిటల్ సీనియర్ డైటీషియన్ ఫరేహా షానమ్ అంటున్నారు. అటువంటి పరిస్థితిలో ప్రతి ఒక్కరూ తినే ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బయటి ఆహారం తినవద్దు. పండ్లు లేదా వండని ఆహారాలను, పచ్చి వస్తువులు వంటి వాటిని తినే సమయంలో జాగ్రత్త తీసుకోవాలి.

**మునగ విత్తనాలు ఇలా ట్రై చేయండి.. ఒత్తైన జుట్టు మీ సొంతం**

నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

వివాహ వేడుకలో వీనుల విందుగా హరినామ సంకీర్తన.. వీడియో వైరల్

దేశంలోని మహిమాన్విత హనుమాన్ ఆలయాలు ఎక్కడ ఉన్నాయంటే..

ఫరేహా షానమ్ ఇంకా మాట్లాడుతూ స్ట్రీట్ ఫుడ్ కు దూరంగా ఉండాలి. ముఖ్యంగా పానీ పూరి, పుదీనా నీరు వంటి నీళ్ళు ఎక్కువగా ఉండేవి.. మారుతున్న వాతావరణంలో ఈ పదార్థాలు ఇన్ఫెక్షన్‌కు కారణమవుతాయి, దీనివల్ల చర్మ అలెర్జీలు కూడా వస్తాయి. వీలైతే వర్షాకాలంలో ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తినాలని.. వీలైనంత వరకు నాన్-వెజ్‌కు దూరంగా ఉండాలని డైటీషియన్ ఫరేహా షానమ్ సూచించారు. ఫుడ్ పాయిజనింగ్ అయినప్పుడు ఏమి తినాలి? త్రాగాలి? వర్షాకాలంలో మీకు లేదా ఇంట్లో ఎవరికైనా ఫుడ్ పాయిజన్ అయితే తినే ఆహారంలో కొన్ని విషయాలను చేర్చుకోవడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. హెల్త్‌లైన్ ప్రకారం ఫుడ్ పాయిజనింగ్ వల్ల వాంతులు, విరేచనాల సమస్య ఏర్పడుతుంది. అప్పుడు శరీరంలో నీటి కొరత ఉంటుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి ఎలక్ట్రోలైట్ , ద్రవ పదార్థాలను తీసుకోవాలి. దీనితో పాటు తక్కువ ఫైబర్, తక్కువ కొవ్వు ఉన్న ఆహారాన్ని తినాలి. బియ్యం, అరటిపండు, సాదా బంగాళాదుంపలు, ఓట్ మీల్ వంటి వాటిని తినే ఆహారంలో చేర్చుకోవాలి.

# డయాబెటిస్, అధిక బరువుకు చెక్ నెల రోజులు ఈ ఒక్కటి మానేస్తే చాలు!



ప్రతిరోజూ మనం తాగే టీ, కాఫీ నుండి తినే ప్రతి ఆహారం వరకు, చక్కెర ఒక భాగమైపోయింది. ఆధునిక ఆహారపు అలవాట్లలో మనం ఎక్కువగా తీసుకునే పదార్థం చక్కెర. ఇది తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, అధికంగా చక్కెర వాడితే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఒక నెల రోజుల పాటు చక్కెరను పూర్తిగా మానేస్తే మీ శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయో ఈ కథనంలో చూద్దాం. చక్కెరలో అధిక కేలరీలు ఉంటాయి. ఇవి మన శరీరంలో కొవ్వు రూపంలో పేరుకుపోతాయి. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరానికి అధిక కేలరీలు చేరవు. దీంతో బరువు తగ్గడం మొదలవుతుంది. ముఖ్యంగా, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు తగ్గి, మీ శరీరం మరింత అందంగా మారుతుంది.

### చక్కెర జబ్బు ముప్పు తగ్గుతుంది

అధిక చక్కెర వాడకం ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. ఇది చక్కెర జబ్బు వచ్చే అవకాశాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. దీంతో ఇన్సులిన్ సున్నితత్వం మెరుగుపడుతుంది. చక్కెర జబ్బు వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.

### శక్తి స్థిరంగా ఉంటుంది

చక్కెర తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, ఇది త్వరగా అలసటను కూడా తెస్తుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరం సహజ శక్తి వనరులైన పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలపై ఆధారపడుతుంది. దీనివల్ల ఎక్కువ సేపు శక్తి ఉంటుంది. రోజంతా అలసట లేకుండా ఉత్సాహంగా ఉండగలరు.

### చర్మ సమస్యలు తగ్గుతాయి

చక్కెర శరీరంలో వాపును పెంచుతుంది. దీనివల్ల మొటిమలు, దద్దుర్లు, చర్మం త్వరగా ముడతలు పడటం వంటి సమస్యలు వస్తాయి. ఒక నెల చక్కెరను తినకపోతే, చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది. అంతేకాదు, చర్మంపై నూనె ఉత్పత్తి కూడా తగ్గుతుంది.

### మానసిక ఒత్తిడి తగ్గుతుంది

చక్కెర మెదడుకు తాత్కాలిక సంతోషాన్ని ఇస్తుంది. కానీ, ఆ తర్వాత మానసిక ఒత్తిడిని, కోపాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, మానసిక ఒత్తిడి తగ్గుతుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది. మీ నిద్ర కూడా మెరుగుపడుతుంది. ఇది మీ మానసిక ఆరోగ్యాన్ని మరింత పెంపొందిస్తుంది.

### రక్తపోటు నియంత్రణలో ఉంటుంది

అధిక చక్కెర వాడకం రక్తపోటును పెంచుతుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, రక్తపోటు తగ్గి, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

### పళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది

పళ్లు పుచ్చిపోవడానికి, పళ్లలో చీము పట్టడానికి చక్కెర ప్రధాన కారణం. ఒక నెల రోజుల పాటు చక్కెరను మానేస్తే, పళ్లలో బ్యాక్టీరియా పెరుగుదల తగ్గుతుంది. పళ్ల సమస్యలు కూడా తగ్గుతాయి. ఒక నెల చక్కెరను మానేయడం వల్ల మీ శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బరువు తగ్గడం, ఆరోగ్యకరమైన చర్మం, మంచి మానసిక స్థితి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గడం వంటివి ఇందులో ఉన్నాయి. చక్కెరను మానేయడం సవాలుగా ఉన్నప్పటికీ, దాని ప్రయోజనాలు చాలా గొప్పవి. కాబట్టి, మీ ఆహారంలో సహజమైన తీపిని చేర్చుకుని, చక్కెర వినియోగాన్ని తగ్గించడానికి ప్రయత్నించండి.

# ఒత్తైన మెరిసే జుట్టు కావాలా మునగ విత్తనాలు ట్రై చేయండి ఎలా ఉపయోగించాలంటే



మునగాకు మునగ కాయ, మునగపువ్వులో మాత్రమే కాదు మునగ విత్తనాల్లో కూడా ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ముఖ్యంగా జుట్టు పెరిగేందుకు మునగ విత్తనాలు ఎంతగానో ఉపయోగపడతాయి. జుట్టు పెరుగుదల కోసం రసాయనాలతో నిండిన ఉత్పత్తులతో విసిగిపోయివారు జుట్టు పెరుగుదల కోసం మునగ గింజలను ఉపయోగించండి. పురాతన ఆయుర్వేదంలో వీటిని జుట్టు పెరుగుదల కోసం ఉపయోగించేవారు. ఈ రోజు ఎలా వాటిని ఉపయోగించాలో తెలుసుకుందాం.. మునగ గింజలలో కూడా పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. ఇవి జుట్టుకు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయి. వీటిల్లో జింక్, ఐరన్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు %ూ, జు , జ% లు అధికంగా ఉన్నాయి. ఇవన్నీ ఆరోగ్యకరమైన జుట్టు, బలమైన జుట్టు కుదుళ్లకు కీలకమైనవి. జింక్ జుట్టు కుదుళ్ల మరమ్మత్తును చేస్తుంది. ఐరన్ తల చర్మంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఒమేగా-3లు జుట్టు పొడిబారడం తగ్గిస్తుంది. మోరింగ సీడ్ ఆయిల్ స్కాల్ప్ మసాజ్: మునగ గింజలు నూనె రూపంలో కూడా దొరుకుతుంది. ఇది జుట్టుకు అత్యంత ప్రభావవంతమైన నూనె. మునగ గింజల నూనె తేలికైనది, జిడ్డు లేనిది, యాంటీఆక్సిడెంట్లు, పోషకాలతో నిండి ఉంది. ఈ నూనెను ఎలా ఉపయోగించాలంటే రెండు టేబుల్ స్పూన్ల మునగ గింజల నూనెను వేడి చేయండి. జుట్టును విభాగాలుగా విడదీసి, నేరుగా నూనెను తలకు అప్లై చేయండి. రక్త ప్రసరణను పెంచడానికి 5-10 నిమిషాలు వృత్తాకారంగా సున్నితంగా మసాజ్ చేయండి. కనీసం 1 గంట లేదా రాత్రంతా అలాగే ఈ నూనెని ఉంచండి. తర్వాత తేలికపాటి షాంపూతో జుట్టుని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేయడం వలన జుట్టు మందంగా ఒత్తుగా పెరుగుతుంది.

### నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

వివాహ వేడుకలో వీనుల విందుగా హరినామ సంకీర్తన.. వీడియో వైరల్

దేశంలోని మహిమాన్విత హనుమాన్ ఆలయాలు ఎక్కడ ఉన్నాయంటే..

ఎముకలు బలహీనంగా ఉన్నాయా.. ఈ కూరగాయలను తినే ఆహారంలో చేర్చుకోండి..

మునగ గింజల హెయిర్ మాస్క్: మునగ గింజల పొడిని ఉపయోగించడం వల్ల నిస్తేజంగా, పెళుసుగా ఉండే జుట్టు కుదుళ్ళను పునరుద్ధరించవచ్చు. జుట్టులోని తేమ సమతుల్యతను పునరుద్ధరించవచ్చు. ఎలా ఉపయోగించాలంటే .. 2 టేబుల్ స్పూన్ల మునగ గింజల పొడి, 1 టేబుల్ స్పూన్ కలబంద జెల్ లేదా పెరుగు, 1 టేబుల్ స్పూన్ తేనె తీసుకుని దీనిలో కొన్ని చుక్కల రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ వేసుకుని వీటన్నిటిని మెత్తని పేస్ట్‌లా కలపండి. ఈ మిశ్రమాన్ని తలకు.. జుట్టు పొడవునా సమానంగా అప్లై చేయండి. తర్వాత 30-45 నిమిషాలు అలాగే ఉంచండి. అనంతరం జుట్టుని చల్లటి నీరు, తేలికపాటి షాంపూతో శుభ్రం చేసుకోండి. .. ఖాళీ కడుపుతో ప్రతిరోజూ 1-2 విత్తనాలతో ప్రారంభించండి. వాటిని పచ్చిగా తినండి లేదా గోరువెచ్చని నీటితో వేసుకుని తెసుకోండి. అంతేకాదు మునగ విత్తనాలను చూర్ణం చేసి స్మూతీలు, సూప్‌లు లేదా సలాడ్‌లకు కూడా జోడించవచ్చు. ఇలా తీసుకోవడం వలన కాలక్రమేణా పోషకాల శోషణ, హార్మోన్ల సమతుల్యత , రక్త ప్రసరణను పెంచుతుంది,ఇవన్నీ జుట్టు పెరుగుదలకు కీలకమైనవి. హెచ్చరిక: మునగ గింజలు శక్తివంతమైనవి. తక్కువ పరిమాణంలో ప్రారంభించే మందు వైద్యుడిని సంప్రదించండి, ముఖ్యంగా గర్భవతి లేదా మందులు తీసుకునేవారు తప్పని సరిగా వైద్య సలహా తీసుకోవాలి. జుట్టు పెరుగుదల కోసం ఎలా జుట్టు సంరక్షణ దినచర్యలో భాగంగా మునగ గింజలను చేర్చుకోవడం వలన బలమైన, ఆరోగ్యకరమైన జుట్టును పొందడానికి సహజమైన, ఖర్చుతో కూడుకున్న మార్గం. మునగ గింజల నూనెను రాసుకున్నా, మాస్క్ తయారు చేసుకున్నా, స్మూతీలుగా తీసుకున్నా ఫలితం కనిపించాలంటే విడవకుండా 4-6 వారాల ఉపయోగించాలి. అప్పుడే తగిన ఫలితం కనిపిస్తుంది.

# మ్యూచువల్ ఫండ్స్‌కు షాక్ ఈక్విటీ షేర్లు,




సంబంధిత సాధనాల ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్లలో పాల్గొనకుండా మ్యూచువల్ ఫండ్ స్కీములను సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా నిషేధించింది. యాంకర్ ఇన్వెస్టర్ కోటా లేదా ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) వంటి పబ్లిక్ ఇష్యూల్లో మాత్రమే పెట్టుబడులు పెట్టేందుకు అనుమతించింది. ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్లలో పెట్టుబడులపై నిషేధం విధించిన సెబీన్యూఢిల్లీ, అక్టోబర్ 24: ఈక్విటీ షేర్లు, సంబంధిత సాధనాల ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్లలో పాల్గొనకుండా మ్యూచువల్ ఫండ్ స్కీములను సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా నిషేధించింది. యాంకర్ ఇన్వెస్టర్ కోటా లేదా ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) వంటి పబ్లిక్ ఇష్యూల్లో మాత్రమే పెట్టుబడులు పెట్టేందుకు అనుమతించింది. ఈ మేరకు భారతీయ మ్యూచువల్ ఫండ్స్ సంఘానికి (యాంఫీ) రాసిన లేఖలో సెబీ స్పష్టం చేసింది. సెబీ (మ్యూచువల్ ఫండ్స్) రెగ్యులేషన్స్ 1996లోని 7వ షెడ్యూల్ 11వ క్లాజ్‌ను వివరిస్తూ.. స్టాక్ మార్కెట్లలో నమోదైన, త్వరలో నమోదు కాబోతున్న సెక్యూరిటీల్లో మాత్రమే ఈక్విటీ షేర్లు, ఈక్విటీ సంబంధిత సాధనాల్లో మ్యూచువల్ ఫండ్‌స్కీములపెట్టుబడు లుండా లన్నది. యాంకర్ లేదా పబ్లిక్ ఇష్యూ ప్రారంభానికి ముందు జరిగే ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్లలో మ్యూచువల్ ఫండ్స్ పాల్గొనవచ్చా? లేదా? అన్న ప్రశ్నలకుగాను సెబీ పైవిధంగా స్పష్టత ఇచ్చింది. ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్లలో పాల్గొనేందుకు అవకాశం ఇస్తే.. ఒకవేళ ఐపీవో ఆలస్యమవడం లేదా రద్దవడం జరిగితే అన్‌లిస్టెడ్ షేర్లలో మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులున్నట్టు అవుతుందని, ఇది రెగ్యులేటరీ నింధనలను ఉల్లంఘించినట్టే అవుతుందని సెబీ ఈ సందర్భంగా యాంఫీకి రాసిన లేఖలో తెలియజేసింది.రిస్క్ ఉన్నందునే..ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్లలో పెట్టుబడులకు మ్యూచువల్ ఫండ్స్‌ను అనుమతించడం ప్రమాదమనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు సెబీ అధికారుల్లో ఒకరు అంటున్నారు. ఒకవేళ సదరు సంస్థ ఏదైనా కారణం చేత ఐపీవోకు రాకపోతే.. మ్యూచువల్ ఫండ్స్ స్కీముల్లో అన్‌లిస్టెడ్ షేర్లు ఎలా భాగం అవుతాయని, మదుపరులకు దీనివల్ల నష్టాలు వాటిల్లుతాయని చెప్పారు. మదుపరుల ప్రయోజనాలకు పెద్దపీట వేసే నిర్ణయాలనే సెబీ తీసుకుంటుందని స్పష్టం చేశారు. స్టాక్ మార్కెట్లలో రకరకాల మోసాలు జరుగుతున్న నేపథ్యంలో అమాయక మదుపరుల రక్షణార్థం ప్రతీ అంశంపై లోతుగా దృష్టిసారిస్తున్నామనీ పేర్కొన్నారు.ఇండస్ట్రీకి దెబ్బసెబీ తాజా నిర్ణయం.. కొన్ని మ్యూచువల్ ఫండ్స్‌కు భారీ ఎదురుదెబ్బగా మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం అనేక మ్యూచువల్ ఫండ్స్.. మార్కెట్‌లో తమ లాభాలకు ప్రీ-ఐపీవోనే గొప్ప అవకాశంగా భావిస్తున్నాయి మరి. ప్రైవేట్ ఇన్వెస్టర్లకు ఈ ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్లలో పెట్టుబడులు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ఐపీవోల్లో షేర్ల ధరలు పెరిగే వీలున్నందున తక్కువకే బడా మదుపరులు ఈ ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్ మార్గాల ద్వారా ఆయా షేర్లను జేబులో వేసుకుంటున్నారు. అయితే సెబీ ఇప్పుడు దీనికి చెక్ పెట్టింది. దీంతో ఇండస్ట్రీలో ఇప్పుడిదే హాట్ టాపిక్‌గా మారింది. సెబీ నిషేధంతో మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు లాభదాయకం కావన్న భావన ఇన్వెస్టర్లలో పెరగవచ్చన్న ఆందోళనల్ని మ్యూచువల్ ఫండ్స్ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు తమ నిర్ణయాన్ని వెంటనే అన్ని అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఏఎంసీ)లకు తెలియపర్చాలని యాంఫీకి సెబీ సూచించింది.పీఎంఎస్ వ్యాపార బదిలీ కోసం..ఒక పోర్ట్‌ఫోలియో మేనేజర్ నుంచి మరొక పోర్ట్‌ఫోలియో మేనేజర్‌కు పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (పీఎంఎస్) వ్యాపారం బదిలీ కోసం శుక్రవారం సెబీ ఓ క్రమబద్ధీకరించిన ప్రక్రియను పరిచయం చేసింది. ఈ కొత్త విధానంలో సెబీ నుంచి ముందస్తు అనుమతి తీసుకున్నాకే పోర్ట్‌ఫోలియో మేనేజర్ తమ పీఎంఎస్ వ్యాపారాన్ని బదిలీ చేయగలరు. ఇదిలావుంటే నాన్-కన్వర్టబుల్ సెక్యూరిటీస్ కలిగిన సంస్థల అన్‌క్లెయిమ్డ్ నగదు కోసం నిబంధనల సవరణకు సెబీ యోచిస్తున్నది.

# సిల్వర్ ఈటీఎఫ్‌లకు బ్రేక్.. యాక్సిస్, కొటక్, యూటీఐ, ఎస్బీఐ, ఐసీఐసీఐ, టాటాల నిర్ణయం

సిల్వర్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఈటీఎఫ్) పెట్టుబడులకు మెజారిటీ మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్‌లు) తాత్కాలికంగా విరామం ఇచ్చాయి. యాక్సిస్, కొటక్, యూటీఐ, ఎస్బీఐ, ఐసీఐసీఐ, టాటా.. ఇలా ఒక్కొక్కటిగా సిల్వర్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ (ఎఫ్‌వోఎఫ్) కార్యకలాపాలకు ప్రస్తుతానికైతే బ్రేక్ వేస్తున్నాయి. వెండి ధరల విజృంభణ నేపథ్యంలో పెట్టుబడులకు మ్యూచువల్ ఫండ్స్ తాత్కాలిక విరామంసిల్వర్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఈటీఎఫ్) పెట్టుబడులకు మెజారిటీ మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్‌లు) తాత్కాలికంగా విరామం ఇచ్చాయి. యాక్సిస్, కొటక్, యూటీఐ, ఎస్బీఐ, ఐసీఐసీఐ, టాటా.. ఇలా ఒక్కొక్కటిగా సిల్వర్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ (ఎఫ్‌వోఎఫ్) కార్యకలాపాలకు ప్రస్తుతానికైతే బ్రేక్ వేస్తున్నాయి. మార్కెట్‌లో వెండి ధరల విజృంభణ నేపథ్యంలో మదుపరుల ప్రయోజనార్థమే ఈ నిర్ణయంతీసుకుంటున్నట్టుఆయామ్యూచువల్‌ఫండ్స్ ప్రకటిస్తున్నాయి.ఇదీ సంగతి..దేశీయ స్పాట్ మార్కెట్‌లో కిలో వెండి ధర ఏ స్థాయిలో పరుగులు పెడుతున్నదో చూస్తూనే ఉన్నాం. రోజూ వేల రూపాయల్లో రేట్లు ఎగబాకుతున్నాయి. రూ. 1.85 లక్షలను తాకింది. ఈ క్రమంలో టాటా సిల్వర్ ఈటీఎఫ్ ఎఫ్‌వోఎఫ్ మంగళవారం స్కీంలో లంప్సం కొనుగోళ్లకు దరఖాస్తు, సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్లు (ఎస్ఐపీ), సిస్టమ్యాటిక్ ట్రాన్స్‌ఫర్ ప్లాన్ల (ఎస్‌టీపీ)ల్లో ట్రేడింగ్, కొత్త రిజిస్ట్రేషన్లను ఆపేస్తున్నట్టు ప్రకటించింది. తమ ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి వస్తుందని చెప్పింది. తదుపరి ప్రకటన వచ్చేదాకా ఇంతేనని స్పష్టం చేసింది. అయితే ఇప్పటికే ఎస్ఐపీ, ఎస్‌టీపీల్లో నమోదైన ఇన్వెస్టర్లు షెడ్యూల్ ప్రకారం ట్రేడింగ్ చేసుకోవచ్చన్నది. ఎప్పట్లాగేరిడెంప్షన్లు,సిస్టమ్యాటిక్‌విత్‌డ్రాయల్ ప్లాన్లు (ఎస్‌డబ్ల్యూపీలు) నడుస్తాయన్నది. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్‌తోపాటు మరికొన్ని ప్రధాన మ్యూచువల్ ఫండ్స్‌దీ ఇదే మాట.సాధారణంగా బడా ఆర్థిక సంస్థలు, బ్రోకరేజీలు, హై-ఫ్రీక్వెన్సీ ట్రేడింగ్ కంపెనీలు తదితర మార్కెట్ మేకర్లు భౌతిక రూపంలో వెండిని కొని, ఈటీఎఫ్ యూనిట్ల కోసం అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఏఎంసీ)తో దాన్ని మార్పిడి చేస్తాయి. అవేఎక్స్ఛేంజీలపైఅమ్ముడు పోతా యి. ఈ విధానం స్పాట్ మార్కెట్ సిల్వర్ ధరలకు అనుగుణంగాఈటీఎ ్ధరలను ఉండేలా చేస్తుంది. కానీ మార్కెట్‌లో భౌతికంగా వెండి సరఫరా, లభ్యతలేనప్పుడుఈప్రక్రియపనిచేయదు.ఫలితంగా ఈటీఎం ్యూనిట్లు గరిష్ఠ స్థాయిల్లో ట్రేడ్ అవుతాయి. ఈ పరిణామం కొత్త మదుపరులకుముప్పునుతెచ్చిపెడుతుంది.ఇలా జరగకుండాఉండాలనే మ్యూచువల్‌ఫండ్స్ కొత్త,భారీగావచ్చేఅదనపు పెట్టుబడులకుబ్రేక్ఇచ్చాయి.ఎం దుకీ చర్య లు?ప్రస్తుతమార్కెట్ పరిస్థితులు,దేశీయవిపణిలో భౌతి కంగా వెండి కొరత, అంతర్జాతీయ మార్కెట్ ధరల కంటే భారతీయ మార్కెట్‌లో ధరలు ఎక్కువగా ఉండటంతో.. ప్రీమియం నేరుగా స్కీం నికర ఆస్తి విలువ (ఎన్ఏవీ)ను ప్రభావితం చేసేలా ఉంటున్నదని టాటా మ్యూచువల్ ఫండ్ అంటున్నది. అందుకే ఈ ఒడిదొడుకులుతగ్గేదాకాఇన్వెస్టర్ల ప్రయోజనార్థం సిల్వర్ ఈటీఎఫ్‌ల్లోకి ఇన్వెస్టర్ల ప్రవేశానికి తాత్కాలికంగా బ్రేక్ వేస్తున్నట్టు చెప్తున్నది. కాగా, ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌తో పోల్చితే దేశీయ మార్కెట్‌లో వెండి ధరలు 5 నుంచి 12 శాతం (దిగుమతి సుంకాలు, జీఎస్టీ కలుపుకొని)అధికంగాఉన్నాయి.పండుగసీజన్,పారిశ్రామిక అవసరాలు, మార్కెట్‌లో డిమాండ్‌కు తగ్గట్టుగా వెండి లభ్యత లేకపోవడం ఇందుకు కారణాలుగా మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీ పేర్కొంటున్నది. దేశ, విదేశీ మార్కెట్లలో ధరల వ్యత్యాసం వల్ల కొత్త ఇన్వెస్టర్లు అధికంగా చెల్లించాల్సి వస్తుందని, అలాంటప్పుడు మార్కెట్ స్థిరీకరిస్తే నష్టపోయే ప్రమాదం ఉందని అంటున్నది. నిజానికి చాలా సిల్వర్ ఈటీఎఫ్‌లు ప్రస్తుతం తమ నికర ఆస్తి విలువల సూచికను మించి 5-10 శాతం ప్రీమియంల వద్ద ట్రేడ్ అవుతున్నాయి. దేశీయ మార్కెట్‌లో డిమాండ్ ఎక్కువగా ఉండటం వల్లే ఇదంతా అని పరిశ్రమవిశ్లేషకులుచెప్తున్నారు.ప్రధాన కారణాలివి..భారతీయ మార్కెట్‌కు,అంతర్జాతీయ మార్కెట్‌కువెండిధరల్లోవ్యత్యాస ందేశీయంగా తగ్గిన లభ్యత, విదేశాల నుంచి పరిమితంగాజరుగుతున్న దిగుమతులుపండుగల వేళ నాణేలు,




కడ్డీలు, ఆభరణాలకు భారీగా పెరిగిన డిమాండ్‌సోలార్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, ఎలక్ట్రానిక్స్‌తదితరఇండస్ట్రీల నుంచి ఎగసిన ఆదరణగుర్తుంచుకోండి..మ్యూచువల్ ఫండ్స్ తాజా నిర్ణయాలతో ప్రస్తుత ఇన్వెస్టర్లు ఎస్ఐపీలు, ఎస్‌టీపీలను, ఇతర హోల్డింగ్స్‌ను సాధారణంగానే నడిపించవచ్చు. స్కీం నిబంధనల ప్రకారం రిడీమ్, స్విచ్ ఔట్, ఎస్‌డబ్ల్యూపీల ద్వారా విత్‌డ్రాయల్స్ చేసుకోవచ్చు.సస్పెన్షన్ ఎత్తేసేదాకా కొత్త మదుపరులు ఈటీఎఫ్‌ల్లోకి ప్రవేశించలేరు. లంప్సం పెట్టుబడులకు వీలుండదు.ప్రస్తుత రూల్స్ ప్రకారం పెండింగ్ ఆర్డర్ల లావాదేవీలు జరుగుతాయి.ఇన్వెస్టర్లు కమోడిటీ/విలువైన లోహాల ఫండ్స్ లేదా అవకాశం ఉంటే అంతర్జాతీయ సిల్వర్ ఈటీఎఫ్‌ల వంటి ప్రత్యామ్నాయాలను పరిశీలించవచ్చు. ప్రీమియంలు, మార్కెట్ విలువ-వాస్తవిక విలువల మధ్య వ్యత్యాసాలను గమనించి ముందుకెళ్లాలని నిపుణులు సలహా ఇస్తున్నారు.అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా దేశీయ వెండి రేట్లుంటే మ్యూచువల్ ఫండ్స్ సస్పెన్షన్‌ను ఎత్తివేసే వీలున్నది.సాధారణంగా బడా ఆర్థిక సంస్థలు, బ్రోకరేజీలు, హై-ఫ్రీక్వెన్సీ ట్రేడింగ్ కంపెనీలు తదితర మార్కెట్ మేకర్లు భౌతిక రూపంలో వెండిని కొని, ఈటీఎఫ్ యూనిట్ల కోసం అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఏఎంసీ)తో దాన్ని మార్పిడి చేస్తాయి. అవే ఎక్స్ఛేంజీలపై అమ్ముడుపోతాయి. ఈ విధానం స్పాట్ మార్కెట్ సిల్వర్ ధరలకు అనుగుణంగా ఈటీఎఫ్ ధరలను ఉండేలా చేస్తుంది. కానీ మార్కెట్‌లో భౌతికంగా వెండి సరఫరా, లభ్యత లేనప్పుడు ఈ ప్రక్రియ పనిచేయదు. ఫలితంగా ఈటీఎఫ్ యూనిట్లు గరిష్ఠ స్థాయిల్లో ట్రేడ్ అవుతాయి. ఈ పరిణామం కొత్త మదుపరులకు ముప్పును తెచ్చిపెడుతుంది. ఇలా జరగకుండా ఉండాలనే మ్యూచువల్ ఫండ్స్ కొత్త, భారీగా వచ్చే అదనపు పెట్టుబడులకు బ్రేక్ ఇచ్చాయి.రూపీ..గింగిరాలుముంబై: రూపాయి గింగిరాలు కొడుతున్నది. బక్కచిక్కుతున్న దేశీయ కరెన్సీ విలువ రికార్డు స్థాయికి పతనమైంది. ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడంతోపాటు దేశీయ ఈక్విటీలు భారీగా నష్టపోవడం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోవడం కూడా రూపాయి పతనానికి పరోక్షంగా కారణమైందని ఫారెక్స్ ట్రేడర్ వెల్లడించారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 13 పైసలు పతనం చెంది 88.81 కి జారుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర తగ్గుముఖం పట్టడంతోపాటు రిజర్వుబ్యాంక్ జోక్యం చేసుకోవడంతో భారీ పతనానికి బ్రేకులు పడ్డాయి. 88.73 వద్ద ప్రారంభమైన డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు ఇంట్రాడేలో 88.82 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఫారెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి 13 పైసలు నష్టపోయి 88.81 వద్ద ముగిసింది. డాలర్ మరింత బలోపేతం అవుతుండటంతో ఇతర కరెన్సీలు బక్కచిక్కుతున్నాయని, ముఖ్యంగా ప్రాంతీయ కరెన్సీల్లో రూపాయి అత్యంత బలహీనమైన కరెన్సీ అని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ రీసర్చ్ అనలిస్ట్ దిలీప్ తెలిపారు. సమీప భవిష్యత్తులో రూపాయి విలువ 88.50 నుం 89.10 మధ్యలో కొనసాగవచ్చునని అంచనావేస్తున్నారు.ఆగని పసిడి, వెండి దూకుడుతొలిసారి రూ. 1,30,800కు తులం బంగారం ధరఆల్‌టైమ్ హైని తాకుతూ కిలో వెండి విలువ రూ. 1,85,000దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు దూసుకుపోతున్నాయి. మంగళవారం మరో ఆల్‌టైమ్ హై రికార్డును సృష్టించాయి. ఢిల్లీ స్పాట్ మార్కెట్‌లో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాములు మునుపెన్నడూ లేనివిధంగా రూ. 1,30,800 పలికింది. ఈ ఒక్కరోజే రూ. 2,850 పుంజుకున్నది. ధంతేరాస్ దృష్ట్యా రిటైలర్లు, జ్యుయెల్లర్స్ నుంచి డిమాండ్ పెరిగిందని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. ఇక వెండి రేట్లు పెద్ద ఎత్తున పెరుగుతూపోతూనే ఉన్నాయి. మంగళవారం కూడా కిలో ధర రూ. 6,000 ఎగబాకింది. దీంతో మొదటిసారి రూ. 1,85,000గా నమోదైంది. హైదరాబాద్ విషయానికొస్తే.. తులం 24 క్యారెట్ రూ. 2,950 ఎగసి రూ. 1,28,350గా ఉన్నది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) రూ. 2,700 అందుకుని రూ. 1,17,650గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ 4,140.34 డాలర్లు పలికింది. ఒకానొక దశలో ఆల్‌టైమ్ హైని తాకుతూ 4,179.71 డాలర్లుగా నమోదైంది. సిల్వర్ 53.54 డాలర్లుగా ట్రేడైంది. ట్రంప్ సుంకాలు, స్టాక్-కరెన్సీ మార్కెట్ ఒడిదొడుకులు, భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు ధరలకు రెక్కల్ని తొడుగుతున్నాయి

# స్వల్పంగా తగ్గిన టోకు ద్రవ్యోల్బణం..
# గణాంకాలు విడుదల చేసిన పరిశ్రమల మంత్రిత్వశాఖ..!

సెప్టెంబర్‌లో టోకు ద్రవ్యోల్బణం స్వల్పంగా తగ్గింది. టోకు ధరల సూచిక 0.13 శాతానికి తగ్గిందని మంగళవారం కేంద్రం విడుదల చేసిన డేటా పేర్కొంది. ఆగస్టులో టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం 0.52 శాతంగా ఉండగా.. గత ఏడాది ఇదే సమయంలో 1.91 శాతంగా ఉందని నివేదిక చెప్పింది. ఎప్టెంబర్‌లో టోకు ద్రవ్యోల్బణం స్వల్పంగా తగ్గింది. టోకు ధరల సూచిక (%ఫ్రూ×%) 0.13 శాతానికి తగ్గిందని మంగళవారం కేంద్రం విడుదల చేసిన డేటా పేర్కొంది. ఆగస్టులో టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం 0.52 శాతంగా ఉండగా.. గత ఏడాది ఇదే సమయంలో 1.91 శాతంగా ఉందని నివేదిక చెప్పింది. టోకు ద్రవ్యోల్బణంలో సానుకూల ధోరణికి ఆహార ఉత్పత్తులు, ఆహారేతర వస్తువులు, రవాణా, దుస్తుల తయారీ ధరలు పెరగడమే కారణమని పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. టోకు ధరల సూచిక డేటా ప్రకారం.. ఆగస్టులో ఆహార ధరలు 3.06 శాతంతో పోలిస్తే సెప్టెంబర్‌లో 5.22 శాతం తగ్గాయి. అదే కాలంలో కూరగాయల ధరలు కూడా తగ్గాయి.ఆగస్టులో 14.18 శాతంతో పోలిస్తే.. సెప్టెంబర్‌లో కూరగాయల ధరలు 24.41 శాతం చేరాయి. ఆగస్టులో 2.55 శాతంతో పోలిస్తే తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం



2.33 శాతానికి తగ్గింది.రిటైల్ ద్రవ్యోల్బణాన్ని ట్రాక్ చేస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఈ నెల ప్రారంభంలో తన బెంచ్‌మార్క్ పాలసీ రేట్లను 5.5 శాతం వద్ద మార్చలేదు. సోమవారం విడుదల చేసిన అధికారిక డేటా ప్రకారం, సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఎనిమిదేళ్ల కనిష్ట స్థాయి 1.5 శాతానికి పడిపోయింది.ఆహార ఉత్పత్తులు, ఆహారేతర వస్తువులు, రవాణా పరికరాలు, దుస్తుల తయారీ ధరల పెరుగుదల కారణంగా సెప్టెంబర్ 2025 లో టోకు ద్రవ్యోల్బణంలో సానుకూల ధోరణి ఉందని పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. హోల్ సేల్ ప్రైస్ ఇండెక్స్ డేటా ప్రకారం.. ఆగస్టులో 3.06 శాతంతో పోలిస్తే.. సెప్టెంబర్‌లో ఆహార ధరలు 5.22 శాతం తగ్గాయి. కూరగాయల ధరలు కూడా ఇదే కాలంలో తగ్గాయి. కూరగాయల ధరలు ఆగస్టులో 14.18 శాతంతో పోలిస్తే.. సెప్టెంబర్ లో 24.41 శాతం తగ్గాయి. తయారైన ఉత్పత్తుల ద్రవ్యోల్బణం ఆగస్టులో 2.55 శాతంతో పోలిస్తే.. 2.33 శాతానికి తగ్గింది. ఇంధనం, విద్యుత్ రంగాల్లో ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో 2.58 శాతంగా నమోదైంది. ఇది అంతకుముందు నెలలో ఇది 3.17 శాతంగా ఉన్నది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) తన బెంచ్‌మార్క్ పాలసీ రేట్లను ఈ నెల ప్రారంభంలో అదుపులో ఉండడం ద్రవ్యోల్బణం తగ్గడానికి ప్రధాన కారణమని ఎన్ఎస్ఓ పేర్కొంది. 2024 సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా 5.49 శాతంగా ఉన్నది. ఆహార ద్రవ్యోల్బణం ఆగస్టులో %-%2.28 శాతంగా నమోదైంది. ఈ ఆర్థిక సంవత్సరం మరుసటి ఆరు నెలల ద్రవ్యోల్బణం అంచనాలను ఆర్‌బీఐ తగ్గించిన విషయం తెలిసిందే. నైరుతి రుతుపవనాలు, ఖరీఫ్‌లో అధిక సాగు, రిజర్వాయర్లలో భారీగా నీరు ఉండడం, ధాన్యాల బఫర్ స్టాక్ కారణంగా ఆహార ఉత్పత్తులు అదుపులోనే ఉంటాయని అంచనా వేసింది.

# రూ.1.25 లక్షల దిగువకు పుత్తడి



కొండెక్కిన బంగారం ధరలు ప్రస్తుతం కొండదిగుతున్నాయి. గతవారంలో ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన పుత్తడి తిరోగమనబాట పట్టింది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతో దేశీయంగా ధరలు దిగొస్తున్నాయని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ తాజాగా వెల్లడించింది. కొండెక్కిన బంగారం ధరలు ప్రస్తుతం కొండదిగుతున్నాయి. గతవారంలో ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన పుత్తడి తిరోగమనబాట పట్టింది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతో దేశీయంగా ధరలు దిగొస్తున్నాయని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ తాజాగా వెల్లడించింది. దేశ రాజధాని నూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ. 1,25,600కి దిగొచ్చింది. ఈ నెల 18న రికార్డు స్థాయి రూ. 1,32,400 పలికిన ధర ప్రస్తుతం రూ. 7 వేల వరకు తగ్గినట్టు అయింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర కూడా రూ. 1.25 లక్షలుగా నమోదైంది. గత శనివారం ఇది రూ. 1,31,800గా ఉన్నది. ఇటు హైదరాబాద్‌లో తులం పుత్తడి ధర రూ. 1.25 లక్షల దిగువకు పడిపోయింది. 24 క్యారెట్ పదిగ్రాముల ధర రూ. 710 తగ్గి రూ. 1,24,370గా నమోదైంది. అలాగే 22 క్యారెట్ ధర కూడా రూ. 650 తగ్గి రూ. 1.14 లక్షలకు పరిమితమైంది.వెండిదీ అదే బాటబంగారంతోపాటు వెండి ధరలు భారీగా పడిపోయాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ లేకపోవడంతో కిలో వెండి ఏకంగా రూ. 20 వేల వరకు దిగొచ్చింది. ప్రస్తుతం కిలో వెండి రూ. 1,52,600కి పరిమితమైంది. గతంలో ఇది రూ. 1.70 లక్షలుగా ఉన్నది. దీపావళి పండుగ సందర్భంగా గడిచిన నాలుగు రోజులుగా మూతపడిన బంగారం దుఖాణాలు మళ్లీ శుక్రవారం తెరుచుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 4,100 డాలర్ల స్థాయిలో కదలాడుతుండగా, వెండి 48.12 డాలర్ల వద్ద ఉన్నది. సమీప భవిష్యత్తులో ఔన్స్ గోల్డ్ ధర 4,000-4,200 డాలర్ల స్థాయిలో కదలాడవచ్చునని విశ్లేషకులు అంచనావేస్తున్నారు.

# రెడ్డీస్ లాభం 1,437 కోట్లు రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ డాక్టర్ రెడ్డీస్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది.




సెప్టెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ. 1,437 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ డాక్టర్ రెడ్డీస్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ. 1,437 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. గతేడాది రూ. 1,255 కోట్ల లాభంతో పోలిస్తే 14.5 శాతం వృద్ధిని కనబరిచినట్టు కంపెనీ వెల్లడించింది. ఆదాయం రూ. 8,016 కోట్ల నుంచి రూ. 8,805 కోట్లకు ఎగబాకింది.బ్రాండెడ్ మార్కెట్లో విక్రయాలు భారీగా పుంజుకోవడం వల్లనే లాభాల్లో రెండంకెల వృద్ధి నమోదైందని కంపెనీ కో-చైర్మన్, ఎండీ జీవీ ప్రసాద్ వెల్లడించారు. అలాగే యూరప్ నుంచి రూ. 1,376 కోట్ల ఆదాయం లభించగా, భారత్ నుంచి రూ. 1,578 కోట్లు, అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి రూ. 1,655 కోట్లు సమకూరాయి. మరోవైపు, ఫార్మాస్యూటికల్ సర్వీసెస్ అండ్ యాక్టివ్ ఇంగ్రిడియెంట్స్ బిజినెస్ వర్టికల్‌తో రూ. 945 కోట్ల ఆదాయం లభించింది.

# బీఎస్ఎన్ఎల్ సమ్మాన్ ప్లాన్.. రూ.1812తో ఏడాది కాలపరిమితి




పభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ సరికొత్త 'సమ్మాన్ ప్లాన్'ను ఆవిష్కరించింది. ఏడాది కాలపరిమితి కలిగిన ఈ ప్లాన్ ధర రూ. 1,812గా నిర్ణయించింది. ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎలసరికొత్త 'సమ్మాన్ ప్లాన్'నఆవిష్కరించింది. ఏడాది కాలపరిమితి కలిగిన ఈ ప్లాన్ ధర రూ. 1,812గా నిర్ణయించింది. ఈ ప్లాన్ కింద అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్‌తోపాటు రోజుకు 2జీబీ డాటాతోపాటు 100 ఎస్ఎంఎస్‌లు పంపుకోవచ్చును. 60 ఏండ్లకు పైబడి వారిని దృష్టిలో పెట్టుకొని సంస్థ ఈ ప్లాన్‌ను ఆవిష్కరించింది.ఇది చౌకైన ప్లాన్‌తోపాటు ఏడాది కాలపరిమితితో అందిస్తున్నట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెల 18 వరకు ఈ ప్లాన్ అందుబాటులో ఉంటుందని తెలిపింది. ఈ ప్లాన్‌తో తరుచుగా రీచార్జి చేయాల్సిన అవసరం ఉండదు. దీంతోపాటు రూపాయికే 4జీ సిమ్‌తోపాటు నెలరోజుల పాటు ఉచితంగా టెలికాం సేవలు పొందే ప్లాన్‌ను సైతం ఇటీవల అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ప్లాన్‌కు కస్టమర్ల నుంచి విశేష స్పందన లభిస్తున్నదని పేర్కొంది. ఈ ప్లాన్ కింద రోజుకు 2జీబీ డాటా, 100 ఎస్ఎంఎస్‌లు, అన్‌లిమిటెడ్ వాయిస్ కాలింగ్ చేసుకోవచ్చును.

# సూచీల వరుస ర్యాలీకి బ్రేక్ దేశీయ స్టాక్ మార్కెట్లు




వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్ షేర్లలో ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో వరుసగా ఆరు రోజులుగా పెరుగుతూ వచ్చిన సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి.ేశీయ స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్ షేర్లలో ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో వరుసగా ఆరు రోజులుగా పెరుగుతూ వచ్చిన సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా తమ పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం కూడా నష్టాలను మరింత పెంచాయి. ఇంట్రాడేలో 600 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ ఈవారంలో సెన్సెక్స్ 259.69 పాయింట్లు, నిఫ్టీ 85.3 పాయింట్ల చొప్పున అధికమయ్యాయి. సూచీల్లో హిందుస్థాన్ యూనిలీవర్ అత్యధికంగా 3.20 శాతం తగ్గి టాప్ లూజర్‌గా నిలిచింది. భారత్-అమెరికా దేశాల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలపై తొందరపడటం లేదని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యలు మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. రంగాలవారీగా చూస్తే బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ, ఫైనాన్షియల్ సర్వీసెస్, పవర్, కన్స్యూమర్ డ్యూరబుల్, సర్వీసెస్ రంగ షేర్లు నష్టపోయాయి. కానీ, మెటల్, టెలికాం, ఆయిల్ అండ్ గ్యాస్, రియల్టీ, ఎనర్జీ రంగ షేర్లు లాభాల్లో ముగిశాయి.

